
www.truepointnews.com
ESTD 2024
PointNewsDaily
pointnewsdaily
ARN No: T/TG/2024/1040
Vol.I ISSUE 273
*Air Surcharge Extra Applicable


# పాయింట్

Published from : Vijayawada - Hyderabad - Delhi - Bengaluru
ఆదివారం | 15 జూన్, 2025 | 12 పేజీలు




## బెస్ట్ యాక్టర్‌గా అల్లు అర్జున్ ఘనత..

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న గద్దర్ అవార్డుల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో బెస్ట్ యాక్టర్ గా అల్లు అర్జున్ గద్దర్ అవార్డును అందుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దిల్ రాజు ఈ అవార్డును అందజేశారు.



## సమస్యలపై గొంతెత్తితే... దృష్టి మళ్లించే ప్రయత్నం దుర్మార్గం: జగన్

**అమరావతి, జూన్ 14:** 'రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు ప్రయత్నం చేయడం దుర్మార్గం. పొదిలి కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం దిగజారుడుతనం' అని వైసీపీ అధినేత జగన్ అన్నారు. శనివారం ఆయన ఎక్స్ వేదికగా పొదిలి ఘటనలో పోలీసులు పెట్టిన కేసులపై స్పందించారు. 'పొగాకు రైతులకు భరోసా ఇవ్వడానికి నేను పొదిలి వెళ్తే కార్యక్రమానికి సంఘీభావంగా సుమారు 40 వేల మంది ప్రజలు, రైతులు వచ్చారు. మేం వెళ్తున్న మార్గంలో చంద్రబాబు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు. ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు. అలాకాకుండా 40 వేల మంది ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది చంద్రబాబు గారూ? పైగా ఉల్టా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా? రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు... ఆ రైతుల సమస్యలను పట్టించుకోకుండా తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది' అని జగన్ విమర్శించారు.



## అవినీతి ఉండొద్దు

- జీరో కరప్షన్ లక్ష్యంగా ఏపీ.. ఎవరు అవినీతికి పాల్పడినా సహించం
- ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో చంద్రబాబు స్పష్టీకరణ

**అమరావతి, జూన్ 14:** 'జీరో కరప్షన్' లక్ష్యంగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఏ శాఖలో ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని హెచ్చరించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని, అవినీతి రుజువైతే తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి.. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీప్‌సడీఎస్ అభిప్రాయ సేకరణలో వెల్లడైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని, సమస్యలు ఉన్న

వివరాలు 0లో ▸





# విద్యాశాఖపై తనదైన ముద్ర కోసం కష్టపడుతున్న లోకేష్

**లో**కేష్. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు తర్వాత నాయకుడు ఆయనే. ఒకప్పుడు గట్టిగా ట్రోలింగ్ ఫేస్ చేయాల్సిన పరిస్థితి. దాని నుంచి బయటపడి నేడు ఆ పార్టీకి నాయకుడిగా.. అందరూ యాక్సెప్ట్ చేసే స్టేజికి వచ్చారు. ముందు పార్టీలో, నేడు ప్రభుత్వంలోనూ అధికారిక హోదా లేకున్నా అనధికారికంగానే అంతా తానై నడిపిస్తున్నారనే విమర్శలు కూడా ఎదుర్కొంటున్నారు. మరోవైపు కమర్షియల్ గా ఉంటున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. కాని మంత్రిగా తాను తీసుకున్న విద్యాశాఖపై మాత్రం తనదైన ముద్ర వేయాలని.. చరిత్రలో నిలబడిపోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు కనపడుతోంది. ఆయన తర్వాత లక్ష్యం సీఎం పోస్ట్. దానికి తాను అర్హుడినే అని చెప్పుకోవటానికి మంత్రిగా తన సామర్థ్యం పూర్తి స్థాయిలో ప్రదర్శించాలనే పట్టుదల కనపడుతోంది. అది ప్రతి సమీక్షా సమావేశంలోను, నిర్ణయాలలోనూ స్పష్టంగా కనపడుతోంది. అధికారుల్లో సైతం ఇదే అభిప్రాయం కనపడుతోంది. వైసీపీ హయాంలో స్కూల్స్ ను మెర్జ్ చేసి.. కొన్ని చోట్ల తీసేశారు. దీనిపై అప్పట్లో తీవ్ర నిరసన వచ్చింది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక లోకేష్ దానిని చాలా చోట్ల సరి చేశారు. 9600 పాఠశాలలను వన్ క్లాస్ వన్ టీచర్ సిస్టమ కు చేర్చినట్లు అధికారికంగా ప్రకటించారు. అంతకు ముందు నాలుగైదు క్లాసులకు కూడా ఒక టీచరే ఉండేవారు. దానిని ఇప్పుడు రెక్టిఫై చేశారు. ఇక మెగా డీఎస్సీ నిర్వహిస్తున్నారు. దీని ద్వారా 16 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారు. టీచర్ల బదిలీల వ్యవహారంలో కూడా స్కూల్స్ ఓపెనింగ్ టైముకి చేయాలని చూశారు.. కాని ఒక వారం లేటుతో పూర్తి అవుతుంది. అయితే దీనికి కారణం మన్యం జిల్లాల్లో మాన్యువల్ ప్రాసెస్ పెట్టాలని గట్టిగా డిమాండ్ చేయడంతో ఆగాల్సి వచ్చిందని మంత్రి వివరించారు. లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతున్న ముఖ్యమైన మార్పు ఏంటంటే సిలబస్ మార్పు. అవును స్కూల్, కాలేజీల వరకు సిలబస్ ను మారుస్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కు అనుసంధానం చేసి.. దానికి తగ్గట్టుగా సిలబస్ ను మారుస్తున్నారు. దీని కోసం అటు కేంద్రంతో కూడా సమన్వయం చేసుకుంటూ ప్రాసెస్ పూర్తి చేస్తున్నారు. ఈ విషయంలో మాత్రం అధికారులు కూడా ఆశ్చర్యపోయేలా లోకేష్ వర్క్ చేస్తున్నారని చెప్పుకుంటున్నారు. తల్లికి వందనం ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తామని చెప్పిన వాగ్దానం నెరవేర్చారు. కాని 15 వేలు ఇస్తామని.. అభివృద్ధి కోసమంటూ 2 వేలు కట్ చేయడం మాత్రం విమర్శలకు అవకాశం ఇచ్చింది. ఆ మాట ముందే చెప్పి ఉండాల్సిందని.. ఎన్నికలప్పుడు 15 వేలు అని.. ఇప్పుడ కట్ చేస్తే ఎలా అని జనంలో చర్చ నడుస్తోంది. కాని ఎందరు పిల్లలుంటే అందరికీ ఇస్తుండటంతో వారెవరూ పైకి ఈ కటింగ్ గురించి ప్రస్తావించటం లేదు.

**విద్యా వ్యవస్థలో సంస్కరణలు మాత్రం చాలా చేపట్టారు. సంస్థలు నడిచే తీరు.. సిలబస్.. క్వాలిటీ అన్నిటి మీద ఫోకస్ చేస్తూ లోకేష్ విధానాలను మార్చుకుంటూ ముందుకు వెళుతున్నారు. అయితే ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్ ఎత్తివేయడంలోనూ.. ఇంటర్ విద్యార్థుల వ్యవహారంలోనూ మంత్రి నారాయణ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏమైనా విద్యా శాఖలో లోకేష్ వ్యవహరిస్తున్న తీరు.. అడ్మినిస్ట్రేషన్ నడిపించడంతో తండ్రికి తగ్గ తనయుడు అనే పేరు తెచ్చుకుంటున్నారు.**

## అడిగింది చేయనందుకు తహశీల్దార్ బదిలీ వెనక ఎంపీ పుట్టా మహేష్ కుమార్..?



అధికారం ఉంటే చాలు.. ఎక్కడ లేని భూములన్నీ వారి కళ్లకే కనపడతాయి. ప్రత్యేకంగా టీమ్ ను పెట్టుకుని మరీ కొట్టేయాల్సిన భూములన్నీ ఎక్కడెక్కడ ఉన్నాయో సర్వే చేయించుకుంటారు. తర్వాత అధికారులను లైనులో పెట్టి.. పని పూర్తి చేసేస్తారు. కుదరకపోతే అధికారుల పని పడతారు. ఎందుకంటే అధికారం ఉంది కదా. వైసీపీ నేతలు చేసిన పనే నేటి కూటమి నేతలు కూడా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కాకపోతే వైసీపీ వాళ్లు ముందు వెనకా చూడకుండా దూకుడుగా చేస్తే ... కూటమి నేతలు చాలా పద్ధతిగా చేస్తున్నారనే కామెంట్లు వస్తున్నాయి. ఇలాంటి భూవ్యవహారమే కొయ్యలగూడెంలో జరిగింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూత్రధారి అయతే..ఈయనకు కో పార్టనర్ గా ఎమ్మెల్యే బాలరాజు వ్యవహరించారని ఆరోపణలు వినపడుతున్నాయి.

ఆ ఏరియాలో ఎకరం యాభై సెంట్లు ఉన్న ఓ భూమి మీద వివాదం చెలరేగింది. నెలన్నర క్రితం నుంచి ఈ గొడవ నడుస్తుంది. దాదాపు వంద కుటుంబాలు 45 ఏళ్లుగా ఉంటున్న ఆ భూమి తనదంటూ కొత్తగా ఓ క్యాండేట్ డాక్యుమెంట్లు తీసుకుని వచ్చాడు. ఈ క్యాండేట్ అధికార కూటమి నేతలకు సంబందించిన వ్యక్తి అనే ప్రచారం ఉంది. వారే ఈయనను ముందు పెట్టి నడిపిస్తున్నారని అంటున్నారు. ఆ భూమి హైవే పక్కనే ఉండటంతో మంచి వాల్యూ ఉందని.. అందుకనే దాని మీద పడ్డారని స్థానికులు మండిపడుతున్నారు. అయితే ఆ వ్యక్తి వెనక ఎంపీ, ఎమ్మెల్యే ఉండటంతో కథ చాలా ఈజీగా అయిపోతుందనుకున్నారు. ఇది అయిపోగానే మరో 11 ఎకరాల భూమిని లేపేద్దామనుకున్నారు. దాని విలువ కూడా కోట్లలోనే ఉంది. అయితే అనుకోని ట్విస్ట్ రావడంతో కథ అడ్డం తిరిగింది.

తహశీల్దార్ గా ఉన్న కుంజా చెల్లన్నదొర అన్ని సర్వేలు చేయించి.. అన్ని పరిశీలించి.. ఆ భూమి ఆ వ్యక్తికి ఇవ్వటం కుదరదని తేల్చారు. దీంతో ఆయనపై చాలా ఒత్తిడి వచ్చినట్లుగా తెలుస్తోంది. ఎంపీ చాలా సీరియస్ అయ్యారని ప్రచారం జరుగుతోంది. తహశీల్దార్ అయినా లొంగలేదని తెలుస్తోంది. దీంతో ఆయనను కలెక్టరేట్ లోని కోఆర్డినేషన్ సెక్షన్ కు బదిలీ చేశారు. ఈ బదిలీ వెనక ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఉన్నారంటున్నారు.

వెంటనే బదిలీ అయిన తహశీల్దార్ స్థానంలో ఓ డిప్యూటీ తహశీల్దార్ ను ఇన్ ఛార్జిగా తేవాలని చూసినా.. నడుస్తున్న రచ్చ చూసి భయపడి.. ఆ అధికారి ఇంకా బాధ్యతలు తీసుకోలేదని అంటున్నారు. ఏమైనా భూములు కొట్టేయడంలో రాజకీయ నేతల తర్వాతే ఎవరైనా అంటున్నారు.



## పొదిలి పీఎస్ ముందు చెవిరెడ్డి వీరంగం

**సీఐకి వార్నింగ్ ఇచ్చిన చెవిరెడ్డి.. పోలీసులపై చెవిరెడ్డి దౌర్జన్యం**

ప్రకాశం జిల్లా పొదిలి పోలీస్ స్టేషన్ ముందు వైసీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వీరంగం చేశారు. పోలీసులపై దురుసుగా ప్రవర్తించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న వైఎస్సార్ సీసీ కార్యకర్తలను కలిసేందుకు పీఎస్ కు వచ్చారు. వారిని కలిసేందుకు అనుమతి లేదని సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు. అయినా వినిపించుకోకుండా ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు చెవిరెడ్డిని అడ్డుకున్నారు.

### సీఐకి చెవిరెడ్డి వార్నింగ్

పొదిలి పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదని సీఐ చెప్పడంతో చెవిరెడ్డి ఆగ్రహం కట్టలు తెంచుకుంది. నన్నే లోపలికి వెళ్లకుండా అడ్డుకుంటావా అంటూ వీరావేశంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీస్ స్టేషన్ ముందు కొద్ది సేపు నానా హంగామా చేశారు. పీఎస్ ముందే భైఠాయించి ఆందోళన చేశారు. అరెస్ట్ లకు భయపడమని ..అక్రమ అరెస్ట్ లు చేస్తే చూస్తూ ఊరుకోవాలా అంటూ సీఐకి వార్నింగ్ ఇచ్చారు.

### దాడి దృశ్యాలు రికార్డు, 15 మంది అరెస్ట్

ఈనెల 11న వైసీపీ అధినేత జగన్ పొదిలిలో పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించారు. పెద్దఎత్తున వైసీపీ కార్యకర్తలు తరలివచ్చారు. ఇదే అదునుగా భావించిన అల్లరి మూకలు రాళ్ల దాడి చేయడంతో ముగ్గురు మహిళలతో పాటు ముగ్గురు పోలీసులకు గాయాలయ్యాయి. సీసీ కెమెరాల్లో దాడి దృశ్యాలు రికార్డు కావడంతో నిందితులను గుర్తించి 15 మందిని అరెస్ట్ చేశారు పోలీసులు.

# సంచలనం రేపుతున్న నకిలీ ఇళ్ల పట్టాల కేసు..

**పేర్ని నాని, కిట్టూ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు**

**ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో పిటిషన్**

**రెవెన్యూ అధికారుల పాత్ర పైన అనుమానాలు**



**అమరావతి:** రాష్ట్రంలో నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ విషయంలో పలువురు రాజకీయ నేతల పై అభియోగాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఇక్కడే ప్రతి ఒక్కరిలో ఓ అనుమానం తలెత్తుతోంది. అసలు నకిలీ ఇళ్ల పట్టాలు ఎలా పంపిణీ చేశారు. ఇళ్ల పట్టాలను రాజకీయ నేతలే ప్రింటింగ్ చేసి వాటిపై అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి ప్రజలకు పంపిణీ చేశారా.. లేక రాజకీయ నాయకులతో రెవెన్యూ అధికారులు కూడా కుమ్మక్కు అయ్యి నకిలీ పట్టాలు పంపిణీ చేశారా అనే అనుమానాలు కూడా రేకెత్తుతున్నాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగనన్న కాలనీల పేరుతో ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఇందుకోసం వెబ్ సైట్ కూడా క్రియేట్ చేశారు. ఆ పట్టాలపై రెవెన్యూ అధికారుల సంతకాలతో పాటు స్టాంపులు కూడా ఉన్నాయి.

అప్పుడు నకిలీ ఇళ్ల పట్టాలను రాజకీయ నాయకులు ఎలా పంపిణీ చేశారనేదే ఇప్పుడు పెద్ద ప్రశ్న. పేదలకు పట్టాలు పంపిణీ చేసిన సమయంలో రెవెన్యూ అధికారులు కూడా ఉన్నారు. కాబట్టి ఈ నేరంలో రెవెన్యూ అధికారులపై కూడా కేసు నమోదు చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. అయితే ఇక్కడ మరో విషయం ఏమిటంటే.. తమకు ఇచ్చినవి నకిలీ పట్టాలు అని ఒక్క బాధితుడు కూడా ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవు. పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను అప్పుడే వెబ్ సైట్లో అప్ లోడ్ చేశారు కూడా. అయితే ఇప్పుడు ఆ డేటా ఏమైందో తెలియటం లేదు. ప్రభుత్వం మారిన ప్రతిసారి కూడా వెబ్ సైట్ మారుతోందని.. ఇలా మారడం వల్ల అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతోందంటున్నారు. అదే సమయంలో అనర్హులే ఎక్కువగా లబ్ది పొందుతున్నారనే ఆరోపణలున్నాయి.

తాజాగా నకిలీ పట్టాల పంపిణీలో మాజీ మంత్రి పేర్ని నానితో పాటు ఆయన కుమారుడు కిట్టూ పై కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నకిలీ పట్టాల కేసులో పేర్ని నాని కీలక సూత్రధాని అని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు కూడా. అటు అధికారులు కూడా నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో పేర్ని నాని, కిట్టూ ప్రమేయం ఉందని నిర్ధారించారు. వీరిద్దరిపైన క్రిమినల్ కేసు కూడా నమోదు చేయనున్నట్లు తెలుస్తోంది. ముందుగానే ఈ విషయం తెలుసుకున్న పేర్ని నాని హైకోర్టును ఆశ్రయించారు. నకిలీ పట్టాల పంపిణీలో తన ప్రమేయం లేదని హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుమారు 10 వేల మందికి నకిలీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారనేది పేర్ని నానిపై ప్రధాన అభియోగం. ఈ నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీ కేసులోనే గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని నూజివీడు పోలీసులు అరెస్టు చేశారు కూడా. అయితే పట్టాలు పంపిణీ సమయంలో పక్కనే ఉన్న అధికారులపైన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలు వినిపిస్తున్నాయి.

# అవినీతి ఉండొద్దు

▶ మొదటి పేజీ తరువాయి

చోట సంతృప్తి పెంచేలా చూడాలని చంద్రబాబు ఆదేశించారు. సంక్షేమం, ఉద్యోగాల కల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి.. వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ వివరాలతో పాటు పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలని ఆదేశించారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు ఆగస్టు 15 కల్లా అన్ని సేవలను వాట్సాప్ గవర్నెన్స్ (మన మిత్ర) ద్వారా అందించాలని తెలిపారు. మరోవైపు దివ్యాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించే ప్రక్రియ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలని అధికారులను ఆదేశించారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలంటూ సీఎం దిశానిర్దేశం చేశారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని చెప్పారు.

### ప్రజాభిప్రాయం ఇలా..

పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 87.80 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బాగుందని 83.90 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా తెలిపారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా.. పింఛన్ల పంపిణీలో అవినీతి లేదని 93.90 శాతం, ఇంటి దగ్గరే ఇస్తున్నారని 93.30 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బాగుందని 73.30 శాతం మంది చెప్పారు.



# Growbet777 మాయాజాలం..

## బెంగళూరు వ్యక్తికి రూ.7.5 లక్షలు పంగనామం..!

**TPN ప్రతినిధి, జూన్ 14 | ఆంధ్రప్రదేశ్:** డబ్బు త్వరగా వస్తుందన్న ఆశతో ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టిన ఓ సాధారణ ఉద్యోగికి చుక్కలు చూపించారు. సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ఓ నకిలీ బెట్టింగ్ యాప్ మాయలు చూపి, అతని నుండి ఏకంగా రూ.7.5 లక్షలు దోచుకున్నారు. ఈ ఘటన ఇప్పుడు యువతను ఆన్‌లైన్ మోసాలపై మెలకువగా ఉండాలన్న హెచ్చరికగా నిలుస్తోంది.

### Growbet777 వెనుక మోసగాళ్ల ముఠా

బెంగళూరుకు చెందిన ప్రైవేట్ ఉద్యోగి శ్రీ ఆంటోని ఇటీవల Growbet777 (www.growbet777.com) అనే యాప్ ప్రకటనను ఫేస్‌బుక్‌లో చూశారు. "ఇన్వెస్ట్ చేస్తే డబ్బు డబుల్ అవుతుంది", "విత్‌డ్రా తక్కువ సమయంలో సాధ్యం" వంటి ఆకర్షణీయ వాక్యాలతో యాప్‌ను ప్రాచుర్యంలోకి తెచ్చారు. యాప్ నిర్వాహకులు వాట్సాప్ ద్వారా 8297931135 నంబరుతో కస్టమర్ సపోర్ట్ అందిస్తున్నట్టు తెలిపారు.

### మొదటి డిపాజిట్‌తోనే నమ్మకం పెరిగింది

ఆంటోని తొలుత ₹10,000 UPI ద్వారా పంపగా, యాప్‌లో బ్యాలెన్స్ పెరిగినట్టు చూపించారు. ఈ విజయం చూసి ఆయన మరిన్ని మొత్తాలను పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు — ₹50,000, ₹1,00,000 ఇలా మొత్తం రూ.7.5 లక్షల వరకు వెళ్ళింది. ప్రతిసారి కొత్త కొత్త UPI IDలు మరియు ఖాతాదారుల పేర్లు ఇచ్చారు. వాటిలో bkalmar0519@axl, chsri4625@axl, devanshyaaqua.ibz@icici వంటి IDలు ఉన్నాయి. వాటి వెనుక CH శ్రీధర్, మమిడిశెట్టి సత్యనారాయణ, ముత్యాలపల్లి తరుణ్ ప్రసాద్, Mohan Traders వంటి పేర్లు కనిపించాయి.

### విత్‌డ్రా ప్రయత్నంలో అసలైన మోసం

అంతే కాదు, లాభాలను విత్‌డ్రా చేయాలని ఆంటోని ప్రయత్నించగా — యాప్ స్పందించడం మానేసింది. మొదట "Pending"గా చూపించి, ఆ తరువాత ఏ విధమైన స్పందన ఇవ్వలేదు. వాట్సాప్ నంబర్ కూడా పూర్తిగా సైలెంట్ అయింది. దీంతో తాను మోసపోయినట్టు ఆంటోనికి స్పష్టమైంది.

### సాక్ష్యాలతో ఫిర్యాదు

ఆంటోని తన అన్ని లావాదేవీల డాక్యుమెంట్లను సేకరించి జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ cybercrime.gov.in లో ఫిర్యాదు చేశారు. అలాగే తన స్థానిక పోలీసు స్టేషన్ వెళ్లి మొత్తం వివరాలు ఇచ్చారు. మోసపోయిన ఖాతాలను ఫ్రీజ్ చేయాలంటూ తన బ్యాంకును కూడా కోరారు.

**ముఠాపై దర్యాప్తు ప్రారంభం**

**Growbet777 వెబ్‌సైట్ వెనుక ఉన్న ముఠా పై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. త్వరలో పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ తరహా మోసాల నుంచి బయటపడాలంటే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి.**

### విత్‌డ్రా అసాధ్యం....
### – బ్యాంకుల అభిప్రాయం

బ్యాంకు అధికారులు ఫిర్యాదును స్వీకరించినప్పటికీ, డబ్బు తిరిగి పొందడం కష్టమని తెలిపారు. ఎందుకంటే ఈ డబ్బులు బహుళ డిజిటల్ వాలెట్లలోకి, వేర్వేరు ఖాతాల్లోకి పంపబడినట్టు పేర్కొన్నారు. ఇది చాలా ప్రణాళికతో జరిగే మోసం పద్ధతుల్లో భాగమని వెల్లడించారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు..
### కొత్త మోసం మార్గాలు

ఈ ఘటన ఆన్‌లైన్‌లో బూతుల్లుగా వృద్ధిచెందుతున్న నకిలీ బెట్టింగ్ యాప్‌ల మోసాలను బహిర్గతం చేస్తోంది. గ్యాంబ్లింగ్ చాలా రాష్ట్రాల్లో నిషిద్ధం అయినా, ఈ యాప్‌లు నియంత్రణల లోపాలను దుర్వినియోగం చేస్తూ, తాత్కాలిక UPI IDలు తయారు చేసి, flashy ప్రచారంతో అమాయకులను చిక్కవేస్తున్నాయి.

### ఆంటోని సందేశం..
### – 'Too good to be true' అంటే అది నిజం కాదు!

"ఎవరైనా చెప్పినది నిజం కాకపోవచ్చు. వేగంగా డబ్బు వస్తుందంటూ చెప్పే వాగ్దానాలు చాలా ప్రమాదకరం. అలాంటివి గమనించిన వెంటనే దూరంగా ఉండండి" అని ఆంటోని ప్రజలను హెచ్చరిస్తున్నారు. తాను న్యాయం కోసం పోరాటం చేస్తూనే ఉంటాననీ, ఇంకెవరు తనలా మోసపోవద్దని అన్నారు.

# కుప్పడం పట్టు చీరకు జాతీయ అవార్డు

- ఓడీఓపీ కింద అవార్డు ప్రదానం
- ఢిల్లీలో అవార్డు అందుకోనున్న బాపట్ల కలెక్టర్ జె.వెంకట మురళి
- చీరాల కుప్పడం చీరకు ప్రాచుర్యం



**చీరాల:** కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించింది. ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి) కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. జూలై 14వ తేదీన న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానం భారత్ మండపంలో జాతీయ అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. చీరాల కుప్పడం పట్టు చీరకు ప్రకటించిన జాతీయ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి న్యూ ఢిల్లీలో అందుకోనున్నారు.

సంప్రదాయ మగ్గాలపై నేతన్నలు నేసిన చీరాల కుప్పడం చీరలకు మార్కెట్ లో ఇప్పటికే డిమాండ్ ఉంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా జాతీయ అవార్డు ప్రకటించడంతో మరింత ప్రాచుర్యం పొందనుంది. దీంతో చేనేతల కష్టం ఇక ఫలించనుంది. జాతీయ మార్కెట్ లోనూ కుప్పడం చీరలు ప్రత్యేకతను సంతరించుకోనుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చీరాల కుప్పడంకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది.

చేనేత వృత్తినే నమ్ముకుని వందలాది చేనేత కుటుంబాలు బాపట్ల జిల్లా చీరాల, పేరాలలో జీవనం సాగిస్తున్నాయి. సంప్రదాయ మగ్గాలపై చేనేత కార్మికులు కష్టపడి నేసిన కుప్పడం చీరలకు ఒకప్పుడు ఎంతో డిమాండ్ ఉండేది. యంత్రాల జోరబాటుతో కుప్పడం చీరల ఉత్పత్తి సన్నగిల్లిందని కార్మికులు ఆందోళన చెందుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటనతో చేనేతల ఆశలు పునర్జీవం పోసుకున్నాయి. అలనాటి స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీజీ ఇచ్చిన పిలుపు అందుకున్న చీరాల పేరాల చేనేత కార్మికులు విదేశీ వస్త్రాలను వ్యతిరేకించడంలో ప్రధానపాత్ర పోషించారు. నేత వస్త్రాల ఉత్పత్తులకు చీరాల క్షీరపురిగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఏడాది జనవరి 9న కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డాక్టర్ దివ్యడింగ్రా క్షేత్రస్థాయి పరిశీలనపై బాపట్ల చీరాలలో పర్యటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కుప్పడం చీరల ప్రదర్శనను కేంద్ర బృందం సభ్యులు, జిల్లా కలెక్టర్ కలిసి పరిశీలించారు. ఆ సమయంలోనే చీరాలలో చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై కేంద్ర బృందానికి కలెక్టర్ నివేదిక అందజేశారు. పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం చీరాల కుప్పడం చీరలకు ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి) కింద గుర్తింపునిస్తూ జాతీయస్థాయి అవార్డును ప్రకటించింది. జాతీయస్థాయి అవార్డును జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి జూలై 14న అవార్డును అందుకోనున్నారు.

# కాకాణి చుట్టూ కేసుల వల..!

- ఒక్కొక్కటిగా బిగుస్తున్న కేసుల ఉచ్చు
- మాజీ మంత్రి కాకాణి వరుస అరెస్టులు
- అక్రమ మైనింగ్ కేసులు, సోషల్ మీడియా పోస్టులపై అరెస్టు
- రెండు ప్రభుత్వాల మధ్య గరం గరంగా మాటల యుద్ధం



**TPN ప్రతినిధి, నెల్లూరు, జూన్ 14:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డిపై కేసుల పరంపర కొనసాగుతోంది. ఒకదాని తర్వాత ఒక కేసులో వరుసగా అరెస్టులు జరుగుతున్నాయి. అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అవకతవకలే ఇప్పుడు కాకాణి మెడకు ఉచ్చులా బిగుస్తున్నాయి. మంత్రిగా ఉన్న సమయంలో కాకాణి అక్రమాలకు పాల్పడ్డారనేది టీడీపీ నేతల ప్రధాన ఆరోపణ. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇదే హాట్ టాపిక్. కాకాణి అరెస్టు తర్వాత పరిణామాలపై టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. కాకాణిని రాజకీయంగా ఎదుర్కోనలేక కూటమి సర్కార్ అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారం రోజు రోజుకి ముదురుతోంది. కాకాణిపై అక్రమంగా కేసులు మోపుతున్నారనేది వైసీపీ నేతల ఆరోపణ. పొదలకూరు మండలం తాటిపర్తిలోని ఓ మైనింగ్ కంపెనీలో గడువు ముగిసినా అక్రమంగా తవ్వకాలు జరిపి.. తెల్లరాయిని తరలించారని కాకాణి గోవర్ధన్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అక్రమ మైనింగ్పై ప్రతిపక్షంలో ఉన్నప్పుడే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ధర్నా నిర్వహించారు. కానీ అప్పట్లో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సర్వేపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమాలపై పెద్ద ఎత్తున నిరసనలు కూడా చేపట్టారు. ప్రభుత్వ పెద్దల అండతోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి రెచ్చిపోయారని.. లెక్కలేనన్న అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు కూడా. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత కాకాణి అక్రమాలను మరోసారి బయటపెట్టిన సోమిరెడ్డి.. అరెస్టు అయ్యేలా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారనేది ప్రధాన ఆరోపణ.

అక్రమ మైనింగ్ కేసులో కాకాణిని ఏ4గా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దీనిపై ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేయడం.. అరెస్టు చేస్తారనే భయంతో కాకాణి పారిపోయారు. సుప్రీం కోర్టులో కూడా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే పిటిషన్ను కోర్టు తిరస్కరించంతో.. రంగంలోకి దిగిన పోలీసులు.. కాకాణిని బెంగళూరులో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం నెల్లూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న కాకాణిపై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు, మార్ఫింగ్ ఫోటోలు ఉంచారని కాకాణిపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో ఆయన్ను విచారించేందుకు గుంటూరులోని న్యాయస్థానంలో పీటీ వారెంటు దాఖాలు చేసి అదుపులోకి తీసుకున్నారు.

**ఇలాగే అయితే పరిస్థితి ఏంటి ?**

మంత్రిగా పనిచేసిన వ్యక్తిపై అక్రమ కేసులు బానాయించి ఇబ్బంది పెట్టడం సరికాదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇది ఇలానే కొనసాగితే తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఇదే విధంగా వ్యవహరిస్తే ఏ ఒక్క ఎమ్మెల్యే బయట తిరగలేరని వైసీపీ నేతలు హెచ్చరిస్తున్నారు. కాకాణి కేసుల విషయంలో వైసీపీ చట్టబద్ధంగానే పోరాటం చేస్తుందంటున్నారు ఆ పార్టీ నేతలు.

## కాకాణి నిర్దోషిగా బయటికొస్తారు

**పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి**



**TPN ప్రతినిధి, నెల్లూరు, జూన్ 14:** అక్రమ మైనింగ్ కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైసీపీ నేతలు పరామర్శించారు. కాకాణిపై కూటమి సర్కార్ తప్పుడు కేసులు నమోదు చేసిందని.. నిర్దోషిగా బయటకు వస్తారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ములాఖాత్లో మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కాకాణిని పరామర్శించారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి వేధించడం అన్యాయమన్నారు. ఎన్నడూ లేని విధంగా పీటీ వారెంట్లు వేస్తూ వరుస కేసులతో గోవర్ధన్ రెడ్డిని అక్రమంగా నిర్బంధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు లేవన్నారు పెద్దిరెడ్డి. కూటమి ప్రభుత్వం తప్పకుండా మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు.

మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నారు. అందులో భాగంగానే కాకాణి లాంటి సౌమ్యుడిపై అక్రమ కేసు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తప్పుడు సెక్షన్లు బనాయించి వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామి రెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి ఆధారాలు లేకుండా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని.. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందన్నారు. కూటమి సర్కార్కు ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపటి వరకు జైల్లోనే కొమ్మినేని

**వరుస సెలవులతో బెయిల్ జాప్యం**



**గుంటూరు, జూన్ 14:** రాజధాని ప్రాంత మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేసులో జైల్లో ఉన్న నిందితుడు(ఏ2), సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు బెయిల్పై బయటకు వచ్చేందుకు వరుస సెలవులు అడ్డంకిగా మారాయి. దీంతో సోమవారం వరకు ఆయన జైల్లోనే ఉండాల్సి ఉంటుందని ఆయన తరఫు న్యాయవాదులు తెలిపారు. ఈ నెల 6న సాక్షి చానల్ డిబేట్లో రాజధాని ప్రాంత మహిళలపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన ఎనలిస్టు కృష్ణంరాజును ప్రధాన నిందితుడిగా, ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండించకుండా ప్రోత్సహించినట్లుగా మాట్లాడిన కొమ్మినేనిని ఏ2గా, సాక్షి యాజమాన్యాన్ని ఏ3గా పేర్కొంటూ తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడైన కొమ్మినేనిని ఈ నెల 9న పోలీసులు అరెస్టు చేసి 10న మంగళగిరి కోర్టులో హాజరు పరచగా ఆయనకు మెజి▯రేస్టట్ 14 రోజుల రిమాండ్ విధించారు. దీంతో ఆయనను గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. అయితే, ఆయన దీనిపై హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా అది విచారణలో ఉన్న సమయంలోనే.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ను విచారించిన సుప్రీంకోర్టు.. ట్రయల్ కోర్టు విధించే షరతులకు లోబడి బెయిల్ ఇస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. అయితే, సుప్రీంకోర్టు ఉత్తర్వులు శుక్రవారం సాయంత్రం వరకు రాకపోవడంతో కొమ్మినేని విడుదల జాప్యమైంది. మరుసటి రోజు రెండవ శనివారం సెలవు అయినప్పటికీ మెజి▯రేస్టట్ను ఇంటి వద్ద కలసి బెయిల్ ఆదేశాలు తీసుకోవాలని ఆయన న్యాయవాదులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో సోమవారం న్యాయవాదులు ట్రయల్ కోర్టులో కొమ్మినేని బెయిల్ ఉత్తర్వులు పొందనున్నారు. దీంతో సోమవారం సాయంత్రానికి గాని కొమ్మినేని బయటకు వచ్చే అవకాశం ఉందదని న్యాయవాదులు తెలిపారు. ఇదిలావుంటే, ఈ కేసులో ప్రధాన నిందితుడైన(ఏ1) కృష్ణంరాజు ప్రస్తుతం గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కొమ్మినేనికి వైసీపీకి చెందిన లీగల్ సెల్ న్యాయవాదులు బెయిల్ కోసం ప్రయత్నాలు చేశారు. అయితే, కృష్ణంరాజు మాత్రం సొంతంగా న్యాయవాదిని పెట్టుకున్నట్లు తెలిసింది.

# తాడిపత్రిలో జేసీ X కేతిరెడ్డి

**కేతిరెడ్డిని అడుగుపెట్టనివ్వబోమన్న జేసీ** | **జేసీ కనుసన్నల్లోనే పోలీసులు పనిచేస్తున్నారు: కేతిరెడ్డి**



అనంతపురం జిల్లా తాడిపత్రిలో పాలిటిక్స్ పీక్స్ కు చేరాయి. ప్రస్తుతం అక్కడ జేసీ వర్సెస్ కేతిరెడ్డిగా మారింది. వారిద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఎప్పుడు ఏం జరుగుతుందోననే టెన్షన్ నెలకొంది. ఎప్పుడూ వీరిద్దరూ ఉప్పు..నిప్పుగానే ఉంటారు. ఒకరంటే మరొకరికి పొసగదు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నారనే సమాచారంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎలాగైనా ఆయన్ను అడ్డుకునేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో జేసీ ప్రభాకర్ రెడ్డిని ఆశ్రయించారు. ఆయన ఇంటికి వెళ్లి పెద్దారెడ్డిని తాడిపత్రిలోకి రాకుండా అడ్డుకోవాలని కోరారు. అంతేకాదు కేతిరెడ్డిని అడ్డుకునేందుకు రెడీ అయ్యారు కూడా. పట్టణంలో పరిస్థితులు ఒక్క సారిగా వేడెక్కడంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. తాడిపత్రిలో పోలీసులు భారీగా మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. అటు జేసీ నివాసంతోపాటు కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

**మాజీ ఎమ్మెల్యేను అడ్డుకున్న పోలీసులు..**



కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ సంఖ్యలో బయల్దేరారు. ఎంతో హంగామాగా ఆయన అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో వస్తుండగా మార్గమధ్యలో తిమ్మంపల్లిలో అడ్డుకున్నారు పోలీసులు. తనకు కోర్టు పర్మిషన్లు ఉన్నా ఎందుకు పంపించడం లేదని పోలీసులతో పెద్దారెడ్డి వాగ్వాదానికి దిగారు. హైకోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదని మాజీ ఎమ్మెల్యే మండిపడ్డారు. టీడీపీ నేత జేసీ కనుసన్నల్లోనే పోలీసులు పనిచేస్తున్నారని ఆరోపించారు.

**కేతిరెడ్డి పెద్దారెడ్డిని రానివ్వం..**

ఎట్టిపరిస్థితుల్లోనూ తాడిపత్రికి పెద్దారెడ్డి రానిచ్చేది లేదని జేసీ అనుచరులు, టీడీపీ నేతలు పట్టుబడుతున్నారు. వైసీపీ హయాంలో తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని.. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే అడ్డుకుంటామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వల్ల తాము పడరాని పాట్లు పడ్డామని.. ప్రశాంతంగా ఉన్న పట్టణంలో మళ్లీ అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

**రణ రంగంగా మారడం ఒప్పుకోం..**

పెద్దారెడ్డి వస్తే గొడవలు జరగడం ఖాయమని చెబుతున్నారు జేసీ అనుచరులు, టీడీపీ కార్యర్తలు. గతంలోనూ కావాలనే గిల్లిగజ్జాలు పెట్టుకునే వారని..ఇప్పుడు కూడా మనసులో ఏదో పెట్టుకుని తాడిపత్రికి వస్తున్నారని చెప్పారు. ఏడాది కూటమి పాలనలో ప్రజలు ప్రశాతంగా జీవిస్తున్నారని..ఇప్పుడు పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే మళ్లీ రణరంగంగా మారుతుందని వాపోతున్నారు.

## తల్లికి వందనం.. వైసీపీకి మరణ శాసనం: పెమ్మసాని



**గుంటూరు, జూన్ 14:** 'సొంత పార్టీ ఎంపీలనే ఏకవచనంతో సంబోధిస్తూ అవమానించే కు సంస్కృతి జగన్‌ది' అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గుంటూరులో శనివారం జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు సన్మాన సభకు హాజరైన ఆయన జగన్ వైఖరిని తప్పుపట్టారు. 'ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం సీఎం చంద్రబాబు ఎంత వరకైనా వెళతారు. తల్లికి వందనం పథకం అమలు వైసీపీకి మరణశాసనం లాంటిది. దేశంలోనే అత్యధికంగా నెలకు రూ.4 వేలు పెన్షన్ ఇస్తోన్న రాష్ట్రం మనది మాత్రమే' అని అన్నారు. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు మాట్లాడుతూ, 'గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో సహకార కేంద్ర బ్యాంకుల్లో వైసీపీ నాయకులు పందికొక్కుల్లా దోచుకుతిన్నారు. డీసీసీబీల్లో అవినీతిని వెలికి తీస్తాం. అక్రమార్కులను వదిలిపెట్టేదిలేదు' అని స్పష్టం చేశారు.

## రౌడీ రాజకీయాలకు తావు లేదు: నక్కా



అమరావతి, జూన్ 14(ఆంధ్రజ్యోతి): రైతుల పరామర్శ పేరుతో జగన్ రాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పొదిలిలో పొగాకు రైతుల పేరుతో జగన్ నానా యాగీ చేశారు. రౌడీలు, సంఘ విద్రోహ శక్తులను పోగేసి, రైతుల పరామర్శకు వెళ్లారు. 'ఎవడైనా రానీ, తొక్కి పడేస్తాం' అంటూ ఫ్లెక్సీలు పెట్టుకుని ఎవరైనా రైతుల పరామర్శకు వెళ్తారా? పొదిలి యాత్రకు 40 వేల మంది వచ్చారని జగనే స్వయంగా ప్రకటించారు. రైతుల పరామర్శకు అంత మందిని కూడగట్టాల్సిన అవసరం ఏంటి? పొదిలిలో అరెస్టు అయిన వా రిలో 9 మందిపై ఉన్న కేసుల జాబితా పొదిలి ఓటర్ల జాబితా కన్నా పెద్దది. రాజకీయాల ముసుగులో రౌడీయిజం చేస్తుంటే ఎవరూ చూస్తూ ఊరుకోరు. మాజీ సీఎంగా రౌడీ రాజకీయాలు చేస్తారా? తప్పు చేసిన వారిపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది' అని నక్కా స్పష్టం చేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న దొంగ పోలీస్..

**మూడేళ్లల్లో అవినీతి అనకొండ**

## అక్రమంగా బోర్డర్ దాటుతున్న ఇసుక
## అన్నతో కలిసి కానిస్టేబుల్ అక్రమాలు

**నందిగామ:** తెలంగాణ రాష్ట్రానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఓ కానిస్టేబుల్ను నందిగామ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వత్సవాయి పోలీస్ స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్, అతని అన్నతో కలిసి ఇసుకను అక్రమంగా బోర్డర్ దాటిస్తున్నాడు. చందర్లపాడు మండలం కాసరబాదు ఇసుక రీచ్ నుంచి తెలంగాణకు వెళ్తున్న ఇసుక లారీని నందిగామ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాసరబాదు రీచ్ నుంచి విజయవాడకు బిల్లు నమోదు చేసుకుని తెలంగాణ వైపు వెళ్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇసుక లారీని బోర్డర్ దాటించడంలో కానిస్టేబుల్ పాత్ర ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇసుక లారీని కానిస్టేబుల్ అన్న స్వయంగా డ్రైవింగ్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో నందిగామ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్గా పని చేసిన సమయంలో కూడా చిల్లా విజయకృష్ణపై ఇదే తరహా ఆరోపణలు రావడంతో.. అతన్ని నందిగామ సీఐ వీఆర్కు పంపారు. ఆ తర్వాత వత్సవాయి స్టేషన్కు పోస్టింగ్ తెచ్చుకున్న విజయ్ కృష్ణ.. అన్న వంశీ కృష్ణతో కలిసి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న మరోసారి పోలీసులకు చిక్కాడు.




వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమర్ అండతోనే విజయ్ కృష్ణ అక్రమాలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. వంశీ కృష్ణ తనను వరకట్నం కోసం వేధిస్తున్నట్లు అతని భార్య కంచికచర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఇదే కేసులో తనపట్ల మరిది విజయ్ కృష్ణ అసభ్యంగా ప్రవర్తించాడనే ఫిర్యాదుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసు కానిస్టేబుల్ కావడంతో.. రాజకీయ నాయకుల అండతో ఈ కేసులో అరెస్టు కాకుండా విజయ్ కృష్ణ సోదరులు తప్పించుకుని తిరుగుతున్నారు. దీంతో తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలంటూ బాధితురాలు కంచికచర్ల పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతోంది. కానిస్టేబుల్ చిల్లా విజయ్ కృష్ణ ఆగడాలకు అడ్డు లేకుండా పోతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానిస్టేబుల్ విజయ్ కృష్ణపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.









# ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా..

## వైసీపీ నేతలకు మంత్రి సవిత సవాల్..!

తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న అవినీతి ఆరోపణలను మంత్రి సవిత తీవ్రంగా ఖండించారు, ఆ ఆరోపణలు నిజమైతే తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ (టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమైనవి మరియు పూర్తిగా ఆధారరహితమైనవని ఆమె విమర్శించారు.


"తల్లికి వందనం పథకం కింద ₹15,000 ప్రయోజనంలో ₹2,000 నారా లోకేష్ జేబులోకి వెళుతోందని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. అది నిజమైతే, నేను నా ఎమ్మెల్యే సీటు మరియు మంత్రి పదవి నుండి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. కానీ అది నిజం కాకపోతే, జగన్ పులివెందుల ఎమ్మెల్యేగా రాజీనామా చేస్తారా?" అని ఆమె సూటిగా రాజకీయ సవాలు విసిరారు.

వైసీపీ నిరాశతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని, ప్రజలు ఇప్పటికే వారికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా తమ అసమ్మతిని చూపించారని ఆమె అన్నారు. "వారి తప్పుడు ప్రచారం ఇకపై పని చేయదు," అని ఆమె తెలిపారు.

### తల్లులకు నేరుగా ప్రయోజనం, పారదర్శక వ్యవస్థ

మంత్రి సవిత పథకం విధానాన్ని స్పష్టంగా వివరిస్తూ, తల్లికి వందనం కార్యక్రమం కింద రాష్ట్రవ్యాప్తంగా 67.27 లక్షల విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో ₹8,745 కోట్లు నేరుగా జమ చేయబడ్డాయని తెలిపారు. ఒక్కో విద్యార్థికి ₹15,000లో ₹13,000 తల్లికి నేరుగా ఇవ్వబడుతుంది మరియు ₹2,000 పాఠశాల అభివృద్ధి పనుల కోసం కేటాయించబడుతుందని ఆమె స్పష్టం చేశారు.

"ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్నా, ఐదుగురు ఉన్నా, అందరూ ఈ పథకం కింద లబ్ధి పొందుతారు. ఒక బిడ్డకు ₹13,000, ఇద్దరికి ₹26,000, ఐదుగురు బిడ్డలకు ₹65,000 వరకు ఇచ్చాము. బహుళ ఆడపిల్లలున్న అనేక కుటుంబాలు ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపాయి," అని ఆమె చెప్పారు. చంద్రబాబు నాయుడు



నేతృత్వంలోని కొత్త ఎన్డీఏ ప్రభుత్వం, గత పాలన నుండి వచ్చిన ఆర్థిక భారం ఉన్నప్పటికీ విద్యా సంక్షేమానికి కట్టుబడి ఉందని సవిత నొక్కి చెప్పారు. ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చడంలో చంద్రబాబు, లోకేష్, మరియు పవన్ కళ్యాణ్ల నిబద్ధతను ఆమె ప్రశంసించారు.


### వైసీపీ అమ్మ ఒడి వాగ్దానం విఫలం

గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన సవిత, జగన్ ఎన్నికల ముందు ప్రతి కుటుంబంలోని ప్రతి బిడ్డకు అమ్మ ఒడి ప్రయోజనాలు అందిస్తామని వాగ్దానం చేసినప్పటికీ, అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాన్ని విస్మరించారని ఆరోపించారు. "2022–23లో, వారు కేవలం 42.61 లక్షల మందికి ₹5,500 కోట్లు ఇచ్చారు. మేము 25 లక్షల మంది అదనంగా లబ్ధి పొందేలా చేశాము," అని ఆమె తెలిపారు. జగన్ గత ప్రచారాల్లో చేసిన నాటకీయ వ్యాఖ్యలను సవిత విమర్శిస్తూ, "తాను ఆడపిల్లలకు, వారి బిడ్డలకు మామగా ఉంటానని చెప్పిన జగన్, అధికారం గెలిచిన తర్వాత వారిని మోసం చేశారు," అని అన్నారు. తల్లికి వందనం పథకం మరింత సమగ్రంగా, మెరుగ్గా అమలు చేయబడిందని, లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చిందని ఆమె నొక్కి చెప్పారు.

# వైసీపీపై మంత్రి నారాయణ ఫైర్..!

ప్రభుత్వ ప్రముఖ సంక్షేమ పథకం 'తల్లికి వందనం'పై వైసీపీ నాయకుల విమర్శలను మంత్రి నారాయణ తీవ్రంగా ఖండించారు. నెల్లూరులో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చడంలో నిజాయితీగా కృషి చేస్తున్నప్పటికీ, ప్రతిపక్షం ఆధారరహితమైన, అసమంజసమైన ఆరోపణలు చేస్తోందని నారాయణ అన్నారు.

'తల్లికి వందనం' పథకం యొక్క విశ్వసనీయతను ప్రశ్నిస్తూ చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ, నారాయణ ఇలా అన్నారు, "జులై 12వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది విద్యార్థులకు, తల్లులకు పండుగ రోజు అవుతుంది. వాగ్దానం చేసినట్లుగా, గత పాలనలో ఒక కుటుంబంలో ఒక్కరికి మాత్రమే సహాయం అందించిన విధానానికి భిన్నంగా, ఇప్పుడు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ ప్రయోజనం అందిస్తున్నాం." వైసీపీ ప్రభుత్వం వదిలిపెట్టిన ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, 67.25 లక్షల లబ్ధిదారుల కోసం ఒకే రోజులో ₹10,000 కోట్లు కేటాయించామని మంత్రి వెల్లడించారు. "గత ప్రభుత్వం 42 లక్షల మందికి కేవలం ₹5,000 కోట్లు ఖర్చు చేసింది. మేము మొత్తాన్ని, వ్యాప్తిని రెట్టింపు చేశాము," అని ఆయన తెలిపారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయడమే కాకుండా, ఎన్నికల సమయంలో చేసిన 'సూపర్ సిక్స్' అనే ఆరు కీలక వాగ్దానాలను కూడా స్థిరంగా నెరవేర్చుతోందని నారాయణ తెలిపారు. "మేము ఇప్పుడు 64 లక్షల మందికి ₹4,000 పెన్షన్లు అందిస్తున్నాము, ఇది దేశంలో ఎక్కడా లేని సాధన. పెన్షన్ల కోసం మాత్రమే సంవత్సరానికి ₹34,000 కోట్లు ఖర్చు చేస్తున్నాము," అని ఆయన అన్నారు. సామాజిక సంక్షేమ చర్యలపై మాట్లాడుతూ, వాగ్దానం చేసినట్లు మహిళలకు మూడు వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించామని చెప్పారు. అలాగే, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీ ఆగస్టు నుండి అమలవుతుందని, అన్న క్యాంటీన్ల ద్వారా రోజూ 2.25 లక్షల మందికి ₹5కే పోషకాహార భోజనం అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతిపక్షంపై విమర్శలు గుప్పిస్తూ, "వైసీపీ నాయకులు కల్పిత



సమస్యలపై గోల చేస్తున్నారు. కొందరు డబ్బు లోకేష్ బాబు ఇంటికి మళ్లించబడుతోందని కూడా ఆరోపిస్తున్నారు. వారు టీడీపీ యొక్క అసలు మానిఫెస్టోను చూశారో లేదో సందేహమే," అని మంత్రి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిపై విమర్శలు చేస్తూ, "తనను 'మామ' (మామయ్య) అని పిలిచిన జగన్, రాష్ట్రాన్ని అప్పుల్లో, దిగజార్చి వదిలిపెట్టారు. ఆయన నాయకత్వంలో అన్ని పరిపాలనా వ్యవస్థలు బలహీనపడ్డాయి," అని నారాయణ ఆరోపించారు. గత ప్రభుత్వం కేంద్రం నుండి పట్టణాభివృద్ధికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేయలేకపోయిందని ఆయన గుర్తు చేశారు. "మేము దానిని సరిదిద్దుతున్నాము. అమృత్ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ మంచినీటి ట్యాప్ వస్తుంది," అని ఆయన హామీ ఇచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యొక్క సమర్థ నాయకత్వంలో పాలన మెరుగుపడుతోంది. ప్రజలు సహనంతో ఉంటే, అన్ని వాగ్దానాలూ నెరవేరుతాయి," అని నారాయణ ముగించారు.

# రోత రాతల్ని సహించేది లేదు: మంత్రి అచ్చెన్న

**చిత్తూరు సెంట్రల్, జూన్ 14:** అదేపనిగా ప్రభుత్వంపై, కూటమి పార్టీలపై రోత రాతలు రాస్తే సహించబోమని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలో శనివారం పర్యటించిన ఆయన ధరల్లేక కుదేలైన మామిడి రైతుల పరిస్థితులను పరిశీలించారు. మద్దతు ధర అందేలా చూస్తామని వారికి భరోసా ఇచ్చారు. చిత్తూరులో జరిగిన సభలో మాట్లాడారు. గతేడాది జూన్ 12న అధికారం చేపట్టే నాటికి ప్రభుత్వం వెంటిలేటర్పై ఉండేదని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబు నేర్పుగా ముందుకెళుతున్నారన్నారు. 'రూ.3 వేల సామాజిక పెన్షన్ రూ.4 వేలకు పెంచాం. పేదవాడి ఆకలి తీర్చేందుకు 170 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5కే భోజనం ఇస్తున్నాం. ఎంతమంది స్కూలుకెళ్లే పిల్లలుంటే అంతమందికీ తల్లికి వందనం కింద రూ.13 వేలు ఇస్తున్నాం. మిగిలిన రూ.2 వేలు లోకేశ్ఖాతాలో వేసుకున్నారని చెబుతున్న వారిని ఏమనుకోవాలి? విమర్శించిన వారు ధైర్యంగా ముందుకు వచ్చి నిరూపించాలి. అంతేకానీ రోత రాతలు రాస్తే ఊరుకునే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు.



## అన్ని మండలాల్లో వికసిత్ భారత్ సంకల్ప సభలు

మోదీ 11 ఏళ్ల పాలన అద్భుతం:పురందేశ్వరీ



ప్రధాని మోదీ 11 ఏళ్ల పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిచేందుకు ఏపీలోని అన్ని మండలాల్లో వికసిత్ భారత్ సంకల్ప సభలు నిర్వహిస్తామని తెలిపారు. బీజేపీ నేతలతో జరిగిన సమావేశంలో పురందేశ్వరీ మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి అందాయని చెప్పారు.

## నిరుపేదలకు జనసేన చేయూత



**శ్రీకాళహస్తి:** అభాగ్యురాలికి జనసేన పార్టీ నేతలు అండగా నిలిచారు. కనీసం పూట కూడా గడవని దుస్థితిలో ఉన్న మహిళను ఆదుకున్నారు. శ్రీకాళహస్తి మండలం చిలకా వారి కండ్రిగ గ్రామానికి చెందిన వెంకటమ్మ అనే మహిళకు దీన స్థితిలో ఉన్నట్లు తెలుసుకున్న జనసేన నేతలు కుటుంబానికి అండగా నిలిచారు. నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం అందించారు. తనకు పూట కూడా గడవటం లేదని పార్టీ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ వద్ద వెంకటమ్మ వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న తొట్టంబేడు మండలం జనసేన పార్టీ ఇంఛార్జ్ పేట చంద్రశేఖర్ వెంకటమ్మకు ఆర్థిక చేయూత అందించారు. తనను ఆదుకున్న జనసేన నేతలకు వెంకటమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, లక్ష్మణ్, మణి, పేట చిరంజీవి, లోకేష్, ముని చంద్ర, చందు, వీర మహిళలు శారద, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో యోగా డ్రిల్



**సూళ్లూరుపేట:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో నిర్వహించిన యోగా డ్రిల్‌కు ప్రజలు భారీగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ చిన్నయ్య ఆధ్వర్యంలో హైస్కూల్ మైదానంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక యోగా నిపుణుల సారధ్యంలో పలు ఆసనాలు వేశారు. శరీర ఆరోగ్యంతో పాటు మానసిక శాంతికి యోగా ఎంత కీలకమో వివరిస్తూ, ప్రజలకు ఉపయోగకరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డా.నెలవల విజయశ్రీ, టీడీపీ నాయకులు టి.సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఆరోగ్యాంధ్ర నిర్మాణం దిశగా ఈ కార్యక్రమాలు మార్గదర్శిగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## తల్లికి వందనంతో పండగ వాతావరణం: సంధ్యారాణి

**సాలూరు, జూన్ 14:** తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో పండగ వాతావరణం వచ్చిందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. పట్టణంలోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో ఆమె శనివారం స్థానిక విలేకర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లికి వందనం పథకంలో భాగంగా రూ.13వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమ కాగా, రూ.2వేలు చొప్పున పాఠశాలల అభివృద్ధికి కలెక్టర్ల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. తల్లికి వందనం పథకంలో రూ.2వేలు లోకేష్ అకౌంట్‌లో పడుతున్నాయని వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలని ఆమె సవాలు విసిరారు. గత ప్రభుత్వం మాదిరిగా అమ్మఒడి ద్వారా మిగిలిన రూ.2వేలు భారతీరెడ్డి హ్యాండ్‌బ్యాగ్‌లోకి వెళ్లినట్టు ఇప్పు డు జరగ లేదని ఆమె అన్నారు.

# పుస్తక ప్రియుల కోసమే బుక్ నూక్స్

- త్వరలో 100 పుస్తక కేంద్రాలకు విస్తరణ
- ఏలూరు జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి





**ఏలూరు, జూన్ 14:** ప్రతి ఒక్కరూ పుస్తక పఠనంపై ఆసక్తిని పెంచుకోవాలని ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో నూతన పుస్తక సేకరణ కార్యక్రమంతో పాటు, సరికొత్త వెబ్ సైట్, ఏలూరు బుక్ నూక్స్.కామ్ (https://eluru-booknooks.com) ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ.. ఏలూరు బుక్ నూక్స్ నందు విద్య, సాహిత్య, విజ్ఞాన, చారిత్రక, వ్యక్తిత్వ వికాస, స్ఫూర్తినింపే కథలు, నవలలు, పిల్లల పుస్తకాలు వంటివి అందుబాటులో ఉంటాయన్నారు. పుస్తక ప్రియులతోపాటు, కొత్త వారిలో కూడా పఠనాసక్తిని కలిగించేందుకు ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామన్నారు. ప్రస్తుతం మూడు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో 100 పుస్తక కేంద్రాలకు విస్తరించే విధంగా కృషి చేస్తామన్నారు. అందులో భాగంగానే పుస్తక సేకరణను చేపడుతున్నట్టు చెప్పారు. ఎవరైనా సరే తమ వద్ద ఉన్న పాత, కొత్త పుస్తకాలను ఏలూరు బుక్ నూక్స్‌కు అందించవచ్చన్నారు. సమాజంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే జ్ఞానాన్ని పంచే పుస్తకాలు మాత్రమే అందించాలన్నారు. ప్రజలు అందించే పుస్తకాలను ఏలూరు, పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేయబోయే నూతన బుక్ నూక్స్ నందు అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కారణంగా వేలాది మంది పాఠకులకు పుస్తకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. దాతలు తమ సమీపంలోని పుస్తక సేకరణ కేంద్రాల వివరాలను ఏలూరు బుక్ నూక్స్.కామ్ వెబ్సైట్ ద్వారా పూర్తి సమాచారం తెలుసుకోవచ్చనని జాయింట్ కలెక్టర్ వివరించారు.

## స్మార్ట్ మీటర్లపై ఆగ్రహం.. సీపీఎం నేతల పాదయాత్ర



**విజయవాడ, జూన్ 14:** విద్యుత్ స్మార్ట్ మీటర్‌కు వ్యతిరేకంగా సీపీఎం నేతలు విజయవాడలో పాదయాత్ర నిర్వహించారు. 64వ డివిజన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో సీపీఎం నేతలు నిరసన తెలిపారు. ప్రభుత్వ అండతో ప్రతి ఇంటిలో కూడా అదానీ దోపిడీకి ఆస్కారం కలిగిస్తున్నారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి బాబూరావు ఆరోపించారు. మోసపూరితంగా గృహాల్లో అదానీ విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విజయవాడలోని కండ్రిక కాలనీలో నిరుపేద వృద్ధురాలి ఇంటికి స్మార్ట్ మీటర్ బిగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల స్మార్ట్ మీటర్లపై ప్రజాగ్రహం వెల్లువెత్తింది. మీటర్లను ప్రజలు ధ్వంసం చేస్తున్నారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆందోళన చేసిన వృద్ధురాలికి, ప్రజలకు బాబురావు అభినందనలు తెలిపారు.

తమకు స్మార్ట్ మీటర్లు వద్దని అధికారులకు స్థానికులు వినతిపత్రం సమర్పించారు. స్థానికుల ఆందోళనతో వెనక్కి తగ్గిన అదానీ సిబ్బంది.. స్మార్ట్ మీటర్ తొలగించి పాత డిజిటల్ మీటర్ బిగించారు. కండ్రిక కాలనీలో పర్యటించిన సీపీఎం కార్యకర్తలు స్మార్ట్ మీటర్లపై ప్రజలను చైతన్యపరిచారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ.. కొత్తగా నిర్మిస్తున్న ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెడుతున్నారని.. రిపేర్ల పేరుతో పాత మీటర్లను తొలగించి, స్మార్ట్ మీటర్లను బిగించడం దుర్మార్గమన్నారు. సొంత యజమానులు లేని సందర్భాల్లో కల్లబొల్లి కబుర్లు చెప్పి మీటర్లు మార్చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడుతున్నారు. బలవంతంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ప్రీ పెయిడ్ మీటర్ల వల్ల సామాన్యులు మొదలు అందరిపై అధిక భారం పడుతుందన్నారు. రాష్ట్రాన్ని, విద్యుత్ రంగాన్ని అదానికీ పాలకులు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. సోలార్ విద్యుత్ ఒప్పందాలు, విద్యుత్ భారాల విషయాలలో బీజేపీ, టీడీపీ, జనసేన, వైసీపీలు ఒకే దారిలో నడుస్తున్నాయన్నారు. ఈ పాదయాత్రలో సీపీఎం నేతలు బి.రమణరావు, ఝాన్సీ, వెంకటరెడ్డి, పీర్ సాహెబ్, సావిత్రి, పిచ్చమ్మ, సుందర్రామరాజు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధే ఆకర్షిస్తోంది..: మంత్రి కొలుసు



ఎంపీపీని టీడీపీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

**నూజివీడు, జూన్ 14 :** నూజివీడు ఎంపీపీ ఆరేపల్లి శిరీష శనివారం మంత్రి కొలుసు పార్థసారథి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. ఎంపీపీ శిరీషతో పాటు మరో 40 మంది వైసీపీ కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందనారు. దూరదృష్టి, పరిపాలనా దక్షకుడు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి వచ్చే ప్రతీవారికి ప్రత్యేక గౌరవం తెలుగుదేశం పార్టీ ఇస్తుందని మంత్రి అన్నారు.

## వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కిసాన్ డ్రోన్

80 శాతం సబ్సిడీతో రైతులకు అందజేత
లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి



ఏపీ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసింది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం ఉండేలా కిసాన్ డ్రోన్ ప్రాజెక్ట్ కు శ్రీకారం చుట్టింది. వ్యవసాయాన్ని ఆధునీకరించడానికి ప్రతిష్టాత్మక ప్రణాళికలను రూపొందించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన 2024-25 కింద ఎరువులు, పురుగు మందులను సమర్థవంతంగా పిచికారీ చేసేందుకు కిసాన్ డ్రోన్లను ప్రారంభించింది. డ్రోన్లను రైతులకు సబ్సిడీతో అందజేయనుంది. ఒక్కో డ్రోన్ ధర 9.8 లక్షలు ఉంటుంది. 80 శాతం సబ్సిడీ అంటే 8 లక్షల వరకు ప్రభుత్వం భరిస్తుంది. 18 నుంచి 50 ఏళ్లవరకు వయస్సును నిర్ణయించారు. విద్యార్హత మాత్రం ఇంటర్మీడియట్ చదివి ఉండాలి. అంతేకాదు డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇస్తారు. ఈ పథకం అర్హత ఉన్న ప్రతి రైతుకు చేరేలా గ్రామ సచివాలయం, ప్రచార సాధనాలు, అధికారుల ద్వారా అన్నదాతలకు అవగాహన కల్పించాలని సూచించింది ప్రభుత్వం.

## నేటితో బదిలీల ప్రక్రియ పూర్తి

ఇప్పటివరకూ 25,397 ఎస్జీటీల బదిలీ

**అమరావతి, జూన్ 14 :** సెకండరీ గ్రేడ్ టీచర్ల బదిలీల ప్రక్రియ దాదాపుగా పూర్తయ్యింది. ఇప్పటివరకూ 11 జిల్లాల్లో బదిలీలు పూర్తికాగా మరో రెండు జిల్లాల్లో ఆదివారం పూర్తవుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు. పశ్చిమగోదావరి, కృష్ణా, కర్నూలు, కడప, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో శనివారం రాత్రితో బదిలీలు పూర్తయ్యాయి. అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో నేడు పూర్తయ్యే అవకాశం ఉంది. మొత్తం 31,072 మంది బదిలీల్లో ఉండగా శనివారం సాయంత్రానికి 25,397 మంది బదిలీ అయ్యారు. కాగా, బదిలీలు పూర్తయినవారు సోమవారం కొత్త పాఠశాలల్లో చేరేవిధంగా వెంటనే బదిలీల ఆర్డర్లు సిద్ధంచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వం వెబ్ కౌన్సెలింగ్ ఆధారంగా బదిలీలు చేపట్టాలని నిర్ణయించినా, ఉపాధ్యాయులు పట్టుబట్టడంతో మాన్యువల్‌గా కౌన్సెలింగ్ చేపట్టారు. అయినా వేగవంతంగా బదిలీలు పూర్తిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

# ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విపత్తు.. టాటా గ్రూప్ విమానయాన పునరుద్ధరణకు పెద్ద సంక్షోభం..!




ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ విమానం అహ్మదాబాద్‌లో జరిగిన దుర్ఘటన దేశాన్ని కుదిపేసింది. లండన్‌కు వెళ్తున్న ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లోనే కుప్పకూలి, on-board ఉన్న 241 మందితో పాటు 265 మందికి పైగా మరణించడం భారత విమానయాన చరిత్రలోనే అత్యంత ఘోర ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది. ఈ విషాదం ఎయిర్ ఇండియా పునరుద్ధరణలో కీలక దశలో చోటు చేసుకుంది. 2022లో టాటా గ్రూప్ తిరిగి ఈ జాతీయ క్యారియర్‌ను స్వాధీనం చేసుకొని, దీన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మలచాలని సంకల్పించింది. క్యాంప్‌బెల్ విల్సన్ సీఈవోగా ఉన్న ఈ సంస్థ, విమాన వాహనాల పునరుద్ధరణ, కస్టమర్ అనుభవ అభివృద్ధి, మరియు బోయింగ్, ఎయిర్‌బస్‌ల నుండి 470 కొత్త విమానాల కోసం భారీ ఆర్డర్ లాంటి ప్రణాళికలతో ముందుకెళ్తోంది. కానీ ఒక్క విపత్తే ఈ పునర్నిర్మాణం పై నమ్మకాన్ని కుదిపేస్తోంది.

ఈ ప్రమాదంలో పాలు పంచుకున్న డ్రీమ్‌లైనర్ విమానం 2014లో డెలివరీ అయింది. ఇది వాల్యూలో తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరాలు ప్రయాణించగల నూతన తరం విమానంగా ప్రసిద్ధి చెందింది. విమానానికి గతంలో ఏ ముఖ్యమైన సాంకేతిక లోపాల చరిత్ర లేకపోయినప్పటికీ, ప్రయాణికుల మరియు విమాన నిపుణుల ప్రాథమిక అంచనాల ప్రకారం, టేకాఫ్ సమయంలో విద్యుత్ పోగొట్టుకోవడం లేదా పిచ్ కంట్రోల్ సమస్య కారణమై విమానం ఎత్తు పొందలేకపోయిందని భావిస్తున్నారు. పైలట్ విమానాన్ని స్థిరపరచేందుకు ప్రయత్నించాడని తెలిసింది, కానీ చివరికి అది నివాస ప్రాంతంలో కూలి మంటల బల్లలా మారింది. విమాన నిపుణుడు మార్క్ డీ మార్టిన్ ఈ తరహా లోపాలు అయిదవ తరం విమానాల్లో చాలా అరుదుగా జరిగే విషయాలంటూ అభిప్రాయపడ్డారు. దీని వల్ల నిర్వహణ, భద్రతా విధానాలపై సందేహాలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు ఈ సంఘటనపై భారత డీజీసీఏతో పాటు అమెరికా విమానయాన నియంత్రణ సంస్థలూ దర్యాప్తు ప్రారంభించాయి. బోయింగ్ కంపెనీ సాంకేతిక సహాయం అందించనుంది. బ్లాక్‌బాక్స్ డేటా, నిర్వహణ రికార్డులు, సిబ్బంది పనితీరు వంటి అంశాలు పూర్తిగా పరిశీలించబడ్డాయి.

ఇప్పటికే సేవల నాణ్యతపై విమర్శలు ఎదుర్కొంటున్న ఎయిర్ ఇండియా, ఈ ప్రమాదంతో మరింత ఒత్తిడిలో పడింది. ఇటీవల ప్రయాణికుల అసభ్య ప్రవర్తన, విమాన ఆలస్యం వంటి ఘటనలతో ప్రజలలో నమ్మకం తగ్గింది. విమాన పరిశీలకుడు షకోర్ యూసుఫ్ ప్రకారం, ఈ సంఘటన ఎయిర్ ఇండియా పునరుద్ధరణను మరింత ఆలస్యం చేస్తూ, బహుళ పక్ష విమాన ఒప్పందాలు, బీమా ఖర్చులు, మరియు ప్రజల నమ్మకంపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. యితే ఈ విపత్తు టాటా గ్రూప్‌కు నాయకత్వం చూపించే అవకాశం కూడా అవుతుంది. బాధిత కుటుంబాలకు మద్దతు, పారదర్శకంగా సమాచారం అందించడం, మరియు భద్రతా సంస్కరణలపై కట్టుబాటు చూపడం ద్వారా మళ్లీ ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చు.

భారతదేశం గ్లోబల్ విమాన కేంద్రంగా ఎదగాలంటే, ఎయిర్ ఇండియా భద్రతా పరంగా ప్రామాణికం గా నిలవాల్సిన అవసరం ఉంది. ఈ సంఘటన టాటా గ్రూప్ పునరుద్ధరణ ప్రయత్నాలను దెబ్బతీయొచ్చు – లేదా ఇది ఎయిర్ ఇండియాకు తిరిగి రెక్కలొచ్చే మలుపవవచ్చు.



# ట్రంప్ నోట మళ్లీ 'హైఫనేషన్' మాట.. ప్రపంచంలో డీ-హైఫనేషన్ ఎందుకు అవసరం..?

"హైఫనేషన్" అనే మాటను (ఇది భారత్-పాకిస్థాన్ అనే కలయికగా చూడడాన్ని సూచిస్తుంది) మర్చిపోదామనుకున్నా, అది మళ్లీ అంతర్జాతీయ రాజకీయాల్లో చర్చకు వస్తోంది. భారత్ ఎంతోకాలంగా పాకిస్థాన్‌తో పోల్చే నేపథ్యాన్ని అధిగమించేందుకు కృషి చేస్తోంది. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు వినిపించడమే కాక, మళ్లీ అమెరికా వర్గాలు దాన్ని పునరుజ్జీవింపజేస్తున్నాయని భావిస్తున్న భారత్‌కు ఇది తక్కువ కెలుకుగా కాకుండా, వ్యూహాత్మకంగా ఓ వెనకడుగుగా కనిపిస్తోంది. ఈ దృష్టికోణం భారత్‌కు ఎందుకు ఇబ్బందికరంగా అనిపిస్తోంది? మూడు ప్రధాన కారణాలున్నాయి:

**1. జీరో-సమ్ పరంగతం (Zero-Sum Trap):**

అమెరికా సబ్‌కాంటినెంట్‌ను భారత్-పాకిస్థాన్ సూత్రం ఆధారంగా చూస్తే, అది సమతుల్యతను సూచిస్తుంది — ఒకరికి లాభం అంటే మరొకరికి నష్టం అన్న భావన. భారత్ తాను ప్రపంచంలో ఒక పెద్ద శక్తిగా ఎదిగిన నేపథ్యంలో ఈ తూలికన్ను విధానాన్ని తిట్టిపోస్తోంది. తన పరిమాణం, ఆర్థిక స్థాయి, వ్యూహాత్మక ప్రాధాన్యం అన్ని దృష్టికోణాల్లో ఇది అన్యాయమైన సమానం అని భావిస్తోంది.

**2. ప్రాముఖ్యతకు గౌరవం లేని వైఖరి (Stature Denial):**

భారత్ తన ప్రత్యేక స్థానం గ్లోబల్ జియోపాలిటిక్స్‌లో పొందినదని భావిస్తోంది. దాని ఆర్థిక వ్యవస్థ, సైనిక శక్తి, ప్రజాస్వామ్య మూల్యాలు అన్నీ దీనికి ఆధారాలు. కానీ దక్షిణాసియాను భారత్-పాకిస్థాన్ పరంగా చూడడం, భారత్ కలిగి ఉన్న ప్రాంతీయ ఆధిపత్యాన్ని నిరాకరించడమే అవుతుంది. చైనా ఇప్పటికే భారత్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు పాకిస్థాన్ సహకారంతో కుట్రలు పన్నుతుండగా, ఈ న్యాయహీనత మరింత ప్రమాదకరంగా మారుతుంది.

**3. మళ్లీ 'మిడియేషన్' అనే పదం ప్రస్తావన (Return of the M-word):**

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకప్పుడు భారత్-పాకిస్థాన్ మధ్య అణు యుద్ధాన్ని అడ్డుకున్నట్టు చెప్పుకుని చర్చనీయాంశం అయ్యారు. ఇది ఖచ్చితంగా ఆత్మగౌరవంతో కూడిన వ్యాఖ్య కానీ, దీన్ని పాకిస్థాన్ తమ ప్రయోజనాలకు మలుచుకుంటోంది. బిలావల్ భుట్టో లాంటి నేతలు ఇప్పుడు "వాషింగ్టన్ ఇండియాను చెవిలో పట్టుకుని చర్చలకు రప్పించగలదు" అనే ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

ట్రంప్ తన "ట్రాన్సాక్షనల్" (లావాదేవీ తరహా) ప్రపంచాన్ని ఆవిష్కరించి, సాంప్రదాయ దౌత్యాన్ని తొక్కేస్తున్నారు. పుతిన్‌లాంటి ప్రత్యర్థులను పొగడడం, మిత్ర దేశాలను విమర్శించడం, ప్రజాస్వామ్య నాయకులను పక్కన పెట్టడం ఆయనకు కొత్త కాదు. ఆయన తిరిగి అధ్యక్షుడైతే, ప్రపంచ వ్యూహాలు మళ్లీ పునఃఆకృతం కావడం ఖాయం — ఇది భారత్ వ్యూహాత్మక ఆలోచనలకు కొత్త సవాలుగా మారుతుంది. మోదీ ప్రభుత్వం ఇప్పటివరకు తెలివిగా స్పందించింది. అమెరికాలో కొందరు నామినీలు — ఉదాహరణకు పాల్ కపూర్ — పాకిస్థాన్‌తో కలిసి పని చేసే అవకాశాన్ని సూచించినా, భారత్ ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి తీవ్రమైన ప్రతిస్పందన రాలేదు. అదే విధంగా CENTCOM (యుఎస్ సెంట్రల్ కమాండ్) పాకిస్థాన్‌ను టెర్రరిజం వ్యతిరేక భాగస్వామిగా పొగిడినా, దానిపై అధికారిక వ్యతిరేకత కనిపించలేదు.

ఇప్పుడు భారత ప్రభుత్వానికి నిజమైన సవాలు — ప్రజాభిప్రాయానికి భద్రతతో కూడిన దౌత్యాన్ని సమతుల్యంగా నిలబెట్టడం. గతంలోని కార్గిల్, 26/11 వంటి సంఘటనల్లో అమెరికా పాలుపంచుకుని సమస్యలను తగ్గించడమే కాక, భారత్‌కు న్యాయం జరిగేలా చేసిన సందర్భాలు ఉన్నాయి. కానీ ట్రంప్ పునరాగమనంతో, ఈ భాగస్వామ్యం మరింత ప్రాచుర్యం పొందవచ్చు — కాని చొరవతో పాటు బలహీనతలు కూడా రావచ్చు.

ట్రంప్ వంటివారి "ఫైర్ ట్రక్" ఒకరోజు భారత ద్వారానికి రాగలదని ఊహించుకుంటూ, భారత్ ఇప్పుడు శబ్దభరితమైన, అనూహ్యమైన, వ్యక్తిగత క్రెడిట్‌కు ప్రాధాన్యం ఇచ్చే దౌత్య ప్రపంచానికి సిద్ధంగా ఉండాలి. హైఫనేషన్ మాట మళ్లీ వచ్చిందా? అయితే భారత్‌కి దీన్ని మరోసారి ధైర్యంగా అధిగమించాల్సిన సమయం ఇది.

# కృష్ణా నదిపై తెలంగాణ పోరాటం
## దశాబ్దాలుగా కొనసాగుతున్న జలవివాదం..!

తెలంగాణ ఏర్పడిన దశాబ్దం తర్వాత కూడా, రాష్ట్రానికి న్యాయమైన కృష్ణా నది నీటి వాటా సాధించాలన్న పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇది రాజకీయంగా మరియు పరిపాలనా పరంగా ఎదురవుతున్న అనేక సవాళ్లను బయటపెడుతోంది.

కృష్ణా నది మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది. ఈ నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు రెండు ప్రధాన జలాశయాలను పంచుకుంటున్నాయి—శ్రీశైలం, నాగార్జునసాగర్. శ్రీశైలం డ్యాం సామర్థ్యం సుమారు 811 టిఎంసీలుగా ఉండగా, ఇందులో తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించబడ్డాయి. అలాగే, నాగార్జునసాగర్ జలాశయంలో ఉన్న 285 టీఎంసీల నీటిలో తెలంగాణకు 90 టీఎంసీల వాటా ఉంది.

ఇలా స్పష్టమైన కేటాయింపులు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ తరచూ తన వాటా మించిపోయి నీటిని వినియోగించడంపై తెలంగాణ తీవ్ర ఆరోపణలు చేస్తూ వచ్చింది. 2023 నవంబరులో, తెలంగాణ ఎన్నికల మేళంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాగార్జునసాగర్ నుండి 2,000 క్యూసెక్కులకుపైగా నీటిని విడుదల చేయడం వివాదానికి దారి తీసింది. దీనితో పోలీసుల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇది రెండు రాష్ట్రాల మధ్య ఉన్న నీటి పంచకంలో ఉన్న బలహీనతను మరోసారి ప్రదర్శించింది.

ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం కృష్ణా నది యాజమాన్య బోర్డును (KRMB) ఏర్పాటు చేసింది. ఇందులో రెండు రాష్ట్రాల అధికారులతో పాటు కేంద్ర ప్రతినిధులు కూడా ఉంటారు. KRMB లక్ష్యం సమానంగా నీటిని పంచడమే. ప్రస్తుతం 66:34 నిష్పత్తిలో నీరు పంచుతున్నారు—ఆంధ్రప్రదేశ్‌కు 66%, తెలంగాణకు 34%. కానీ ఇది సమర్థవంతంగా అమలవుతున్నట్లు కనిపించదు. వివాదాలు అదే స్థాయిలో కొనసాగుతున్నాయి.

రాజకీయాలు ఈ నీటి సమస్యలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర విభజన సమయంలో, అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (KCR), ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్య ఉన్న రాజకీయ విభేదాలు ఈ సమస్యను మరింత తీవ్రమయ్యేలా చేశాయి. హైదరాబాద్‌ను పది సంవత్సరాల పాటు ఉమ్మడి రాజధానిగా ఉంచుకోవాల్సిన అవసరం కూడా సంబంధాలను మరింత సంక్లిష్టం చేసింది.

2019లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక, సహకారానికి అవకాశం కనిపించినప్పటికీ, శ్రీశైలం నుండి 3 టీఎంసీల నీటిని KRMB లేదా తెలంగాణకు తెలియజేయకుండా వాడటం వల్ల మరోసారి అసహనానికి దారితీసింది.

ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం తమ నీటి అవసరాలు పెరిగిన నేపథ్యంలో 66:34 బదులు 50:50 వాటా కావాలని డిమాండ్ చేస్తూ, బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించింది. రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టులైన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లకు నీటి అవసరం పెరుగుతోంది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్ గోదావరి నదిపై పోలవరంలాంటి భారీ ప్రాజెక్టులను పురోగతిలో ఉంచింది.

ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇది రాజకీయంగా టీడీపీకి ప్రత్యర్థి పార్టీ. దీంతో రెండు రాష్ట్రాల మధ్య నీటి పంచకం విషయంలో సమన్వయం జరగడం మరింత కష్టంగా మారింది. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం రావాలంటే, KRMBకి మరింత అధికారాలు ఇవ్వాల్సి ఉంది. రెండు రాష్ట్రాల ప్రజలకు న్యాయమైన వాటా లభిస్తుంది.

కృష్ణా నదిపై ఆధారపడే కోట్లాది మందికి న్యాయం చేయాలంటే, రాజకీయ పక్షపాతాలను పక్కన పెట్టి, పారదర్శకంగా, సమానంగా నీటి పంచకానికి మార్గం కల్పించాల్సిన అవసరం ఉంది.



# మూడు దేశాల పర్యటనపై ప్రధాని మోదీ: కైప్రస్, కెనడా, క్రొయేషియాలో భారత తరపున వ్యూహాత్మక డిప్లొమసీ..!

**టీపీఎన్ ప్రతినిధి | ఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడు దేశాల పర్యటనపై జూన్ 15వ తేదీ ఆదివారం ఉదయం బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఆయన కైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాలను సందర్శించనున్నారు. ఈ పర్యటన ద్వారా యూరోప్ మరియు ఉత్తర అమెరికాలో ఉన్న కీలక భాగస్వాములతో సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యం. ఇది మోదీ ప్రభుత్వానికి వ్యూహాత్మక దౌత్య పరంగా ఒక కీలక ప్రయాణంగా భావించబడుతోంది.

మొదటి దశ: కైప్రస్ (జూన్ 15–16)

ప్రధానమంత్రి మోదీ పర్యటన తొలి దశలో కైప్రస్‌ను సందర్శించనున్నారు. ఇది భారత ప్రధాని ఒకరు గత 20 ఏళ్లలో కైప్రస్‌ను సందర్శించనున్న సందర్భం. అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. నికోసియాలో జరిగే సమావేశాల్లో మోదీ, కైప్రస్ అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. రక్షణ, డిజిటల్ టెక్నాలజీ, పర్యాటకం, విద్య మరియు వాణిజ్య రంగాల్లో సహకారాన్ని పెంపొందించడంపైన చర్చలు జరగనున్నాయి. అలాగే, లిమాసోల్ నగరంలో ఉన్న వ్యాపారవేత్తల సమావేశంలో మోదీ ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా ఆయన భారత ఆర్థిక అవకాశాలను వివరించడంతో పాటు, మెడిటరేనియన్ ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో సంబంధాలను మరింత బలపరిచే దిశగా సంకేతాలు ఇస్తారు.

రెండో దశ: కెనడా – జి-7 సదస్సు (జూన్ 16–17)



కైప్రస్ నుండి మోదీ కెనడాకు ప్రయాణించి జూన్ 16-17 తేదీల్లో ఆల్బర్టాలోని కాననాస్కిస్‌లో జరిగే జి-7 సదస్సులో పాల్గొననున్నారు. ఇది మోదీ ఆరోసారి వరుసగా జి-7 సదస్సులో పాల్గొంటున్న సందర్భం. ఈ సదస్సుకు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ప్రత్యేక ఆహ్వానం పంపారు. జి-7 దేశాధినేతలు, ఆహ్వానిత దేశాల నేతలు, అంతర్జాతీయ సంస్థల అధిపతులతో కలిసి ప్రధాని మోదీ విస్తృత చర్చల్లో పాల్గొననున్నారు. ముఖ్యాంశాలలో ఎనర్జీ సెక్యూరిటీ, డిజిటల్ టెక్నాలజీ, ఎయి-ఎనర్జీ సహకార విభాగం, క్వాంటమ్ టెక్నాలజీలు వంటి అంశాలు ఉంటాయి. అదనంగా, ప్రక్కన జరిగే ద్వైపాక్షిక సమావేశాల్లో మోదీ అనేక దేశాధినేతలతో మంతనాలు జరిపి భారత అంతర్జాతీయ భాగస్వామ్యాలను మెరుగుపరచే పనిలో నిమగ్నమవుతారు.

మూడో దశ: క్రొయేషియా (జూన్ 18)


ప్రధాని పర్యటన తుదిదశలో క్రొయేషియాను సందర్శించనున్నారు. ఇది కూడా చారిత్రక ఘట్టమే. ఇప్పటి వరకు భారత ప్రధాని ఒకరు కూడా ఈ బాల్కన్ దేశాన్ని అధికారికంగా సందర్శించలేదు. జాగ్రెబ్ నగరంలో మోదీ, క్రొయేషియా ప్రధాని ఆంద్రేజ్ ప్లెంకోవిచ్ మరియు అధ్యక్షుడు జోరాన్ మిలనోవిచ్‌లను కలుసుకోనున్నారు. ఈ భేటీల్లో వాణిజ్యం, టూరిజం, ఆరోగ్యశ్రేయస్సు, శాస్త్రీయ సాంకేతికత, ఔషధ పరిశ్రమలలో సహకారం పెంపొందించేందుకు మార్గాలు అన్వేషించనున్నారు. భారత-క్రొయేషియా సంబంధాలను కొత్త దిశగా తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ సమావేశాలు జరగనున్నాయి. సారాంశంగా చెప్పాలంటే, ఈ మూడు దేశాల పర్యటన భారత్ గ్లోబల్ స్టేజ్‌పై తన స్థానాన్ని మరింత బలపరచే దిశగా కీలకంగా మారనుంది. వ్యూహాత్మక భాగస్వామ్యాలు, ఆర్థిక సంబంధాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా భారత్ తన ప్రపంచ మిత్రత్వాలను బలోపేతం చేయడానికి ఈ పర్యటన ఒక పెద్ద అడుగుగా పరిగణించబడుతోంది.

# ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధంపై ఆందోళన లేదు : ట్రంప్

**టీపీఎన్ ప్రతినిధి | వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం ఒక కీలక వ్యాఖ్య చేశారు. ఇజ్రాయెల్ ఇటీవల ఇరాన్ సైనిక, అణు సదుపాయాలపై నిర్వహించిన దాడి గురించి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో యుద్ధం విపరీతంగా పుట్టే విషయంపై ఆయన "ఆందోళనలో లేనట్లు" చెప్పారు. ఈ దాడిలో ఇరాన్ ప్రముఖ అణు శాస్త్రవేత్తలు, సైనిక కమాండర్లు హతమయ్యారు.

రాయిటర్స్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ట్రంప్ చెప్పారు, "నేను ఇజ్రాయెల్ ఆపరేషన్ కోసం ముందు చర్చలు జరగడానికి 60 రోజుల సమయాన్ని ఇరాన్‌కు ఇచ్చా. నేడు 61వ రోజు." అంటే, ఇరాన్‌కు డిప్లమసీ మరియు సంభాషణకు అదనపు సమయం ఇవ్వాలని ట్రంప్ ప్రయత్నించారని చెప్పారు. అయినప్పటికీ, ఇజ్రాయెల్ దాడి జరిగినప్పటికీ, అణు చర్చలు కొనసాగాలని ఆయన ఆశపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 18న ఓమాన్‌లో జరగనున్న చర్చలు ఇంకా నిర్వహించనుందని చెప్పారు. అయితే ఇజ్రాయెల్ దాడి తర్వాత ఇరాన్ వాటిలో పాల్గొనేది కష్టమేనని ట్రంప్ అభిప్రాయపడ్డారు. జూన్ 15న అమెరికా ప్రత్యేక దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్ ఇరాన్ ప్రతినిధులతో సమావేశం జరుపనున్నారు.

ఇరాన్‌తో చర్చలు ఇంకా ప్రారంభించేందుకు సమయం మిగిలి ఉందని ట్రంప్ స్పష్టంచేశారు. అదే రోజున, ట్రంప్



ఇరాన్‌కు "తగిన ఒప్పందం చేర్చుకోకపోతే సమయం నష్టపోతామని" హెచ్చరించారు. తన సోషల్ మీడియా ఖాతా 'ట్రూత్ సోషల్'లో కూడా ఇరాన్‌లోని కఠినవాదులు ఇప్పుడు "మృతులే" అయ్యారని, పరిస్థితులు ఇంకా తీవ్రమవుతాయని జోక్యంగా వ్యాఖ్యానించారు.

ఇజ్రాయెల్ దాడి విషయాన్ని అమెరికా ముందే తెలుసుకున్నట్లు ట్రంప్ తెలిపారు. జూన్ 8న క్యాంప్ డేవిడ్‌లో తన జాతీయ భద్రతా సలహాదారుల సమావేశం నిర్వహించి, జూన్ 9న ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో మాట్లాడినట్లు చెప్పారు. "మేము అన్ని విషయాలు తెలుసుకున్నాం. ఇరాన్‌ను అవమానంతో కూడిన మరణం నుంచి నేను రక్షించాలనుకున్నాను. ఒప్పందం చేర్చుకోవాలని కోరుకున్నాను. ఇంకా ఒప్పందం సాధించవచ్చు, ఆలస్యమవ్వలేదు," అని ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్‌కి అమెరికా అత్యంత బలమైన మిత్రులుగా ఉండటం తమ పట్టు అని ట్రంప్ మళ్లీ ఉద్ఘాటించారు. ఇరాన్ ప్రతిఘటనపై ఆయన "ఏం జరుగుతుందో చూడాలి" అని సంభ్రమం లేకుండా స్పందించారు. ఇజ్రాయెల్ దాడికి ప్రతీకారంగా ఇరాన్ టెల్ అవీవ్ వైపు సుమారు 100 డ్రోన్లను పంపింది. ఇజ్రాయెల్ సైన్యం ఈ డ్రోన్లను తమ సరిహద్దు వెలుపల హవా రక్షణ వ్యవస్థ ద్వారా నిలిపివేసినట్లు ప్రకటించింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయ్యతొల్లా అలీ ఖామినీ ఈ దాడికి "తీవ్ర మరియు బాధాకరమైన" ప్రతిఫలమిస్తామని హెచ్చరించారు. ఈ పరిస్థితులు ఈ ప్రాంతంలోని ఉద్రిక్తతను మరింత పెంచుతున్నాయి.

మొత్తం దృష్ట్యా, ఈ ఉదయం ట్రంప్ వ్యాఖ్యలు, ఇజ్రాయెల్ మరియు ఇరాన్ మధ్య వివాదాలు గ్లోబల్ రాజకీయ వాతావరణంలో తీవ్ర ప్రభావాలను కలిగిస్తున్నాయి. అమెరికా ప్రాంతీయ సమతౌల్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుండగా, సానుకూల పరిష్కారానికై ఇప్పటికీ తలదన్న ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# భారత ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి సిద్ధం: జూన్ 19న చారిత్రాత్మక ప్రయోగం..!

**టీపీఎన్ ప్రతినిధి | ఢిల్లీ:** భారత అంతరిక్షయాత్రికుడు శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ISS) వైపు తన చారిత్రాత్మక ప్రయాణానికి సిద్ధమవుతున్నాడు. ఆక్షియమ్-4 మిషన్ (Axiom-4) ద్వారా ఆయన అంతరిక్షంలోకి వెళ్లనున్న ఈ మిషన్‌ను జూన్ 19, 2025న ప్రారంభించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. మొదట జూన్ 11కు ఈ ప్రయోగం యాజమాన్యం నిర్ధారించినప్పటికీ, సాంకేతిక సమస్యల కారణంగా ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఈ ప్రయోగం అమెరికాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్, ఫ్లోరిడా నుండి స్పేస్‌ఎక్స్ యొక్క ఫాల్కన్-9 రాకెట్ ద్వారా నడిపించబడుతుంది. మొదటి వాయిదాకు కారణం గా, స్పేస్‌ఎక్స్ రాకెట్‌లో ఇంధన లీకేజీ మరియు ISSలోని రష్యా చెందిన జ్వెజ్డా మాడ్యూల్‌లో ఒత్తిడి సమస్య గుర్తించడం పేర్కొనబడింది.

భారత శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డా. జితేంద్ర సింగ్ ఈ మారిన తేదీని సోషల్ మీడియా ద్వారా ధృవీకరించారు. "ఇండియన్ అస్ట్రోనాట్ శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం జూన్ 19న జరగనుంది. స్పేస్‌ఎక్స్ సాంకేతిక సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించింది," అని ఆయన పేర్కొన్నారు. మిషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు అవసరమైనప్పుడు వెల్లడిస్తామని అన్నారు.

ఆక్షియమ్-4 (Ax-4) మిషన్ అనేది ప్రైవేట్ సంస్థ అయిన ఆక్షియమ్ స్పేస్ చేపట్టిన నాల్గవ అంతరిక్ష యాత్ర. ఇది NASA, SpaceX మరియు అనేక దేశాలతో సహకారంగా జరుగుతోంది. ప్రైవేట్ రంగం ద్వారా అంతరిక్ష పరిశోధనలో ప్రస్థానం సాధిస్తున్న ఈ మిషన్, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న అంతరిక్ష సహకారాన్ని సూచిస్తుంది.

**Ax-4 బృంద సభ్యులు:** పెగీ విట్సన్ (అమెరికా) – మిషన్ కమాండర్, శుభాంశు శుక్లా (భారతదేశం) – పైలట్, స్లావోష్ ఉజ్నాన్స్కీ-విస్నేవ్స్కీ (పోలాండ్) – ప్రయోగ నిపుణుడు




టికర్ కాపు (హంగేరీ) – ప్రయోగ నిపుణుడు

### భారతదేశం పాత్ర – గగనయాన్‌కు దారితీసే మైలురాయి

ఈ మిషన్‌లో శుభాంశు శుక్లా పాల్గొనడం భారతదేశ అంతరిక్ష రంగానికి చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుంది. ఇది ఇస్రో (ISRO) ఆధ్వర్యంలో జరుగుతున్న గగనయాన్ మానవ అంతరిక్ష యాత్ర ప్రాజెక్టుకు ప్రేరణనిచ్చే కార్యక్రమంగా పరిగణించబడుతుంది. ISSలో 14 రోజుల పాటు శుభాంశు శుక్లా బృందంతో కలిసి మైక్రోగ్రావిటీ, జీవశాస్త్ర పరిశోధనలు, ద్రవ గమనశీలత (fluid dynamics) వంటి రంగాల్లో ఇస్రో రూపొందించిన ఏడు శాస్త్రీయ ప్రయోగాలను చేపట్టనున్నారు. ఈ ప్రయోగాల ద్వారా భవిష్యత్తులో భారత అంతరిక్ష ప్రయోగాలకు విలువైన సమాచారాన్ని అందించేందుకు అవకాశముంది.

### అంతర్జాతీయ వేదికపై భారత గర్వకారణం..!

ఈ మిషన్ ద్వారా భారతదేశం అంతర్జాతీయ అంతరిక్ష వేదికపై తన స్థానం మరింత బలపరుచుకుంటోంది. శుభాంశు శుక్లా ఈ మిషన్‌లో పైలట్‌గా పనిచేయడం, భారత అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ మేధస్సుకు ప్రాచుర్యాన్ని తీసుకువస్తుంది. జూన్ 19, 2025, భారత అంతరిక్ష చరిత్రలో మరొక గర్వకారణమైన రోజు కానుంది. శుభాంశు శుక్లా ప్రయాణం భారత యువతకు ప్రేరణగా నిలిచి, ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్‌దే ప్రత్యేకమైన స్థానమని మరోసారి రుజువు చేస్తుంది.

# భారత్‌లో 7,400 దాటిన కరోనా కేసులు.. కర్ణాటకలో తొమ్మిది మరణాలు నమోదు..!

**టీపీఎన్ ప్రతినిధి | ఢిల్లీ:** భారతదేశంలో శనివారం రోజున కరోనావైరస్ క్రియాశీల కేసులు 7,400 దాటిపోయాయి. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపినట్లు, ఒకే రోజులో 269 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా కర్ణాటక రాష్ట్రంలో 132 కేసులు నమోదు కాగా, తర్వాతి వరుసలో గుజరాత్ 79, కేరళ 54 కేసులతో ఉన్నాయి. గత 24 గంటల కాలంలో తొమ్మిది కరోనాపరిస్థితికి సంబంధించి మరణాలు జరిగాయి. వీరిలో నాలుగు మరణాలు మహారాష్ట్రలో, మూడు కేరళలో, ఒకో మరణం రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో నమోదయ్యాయి. 2025 జనవరి 1 నుండి ఇప్పటివరకు నమోదైన మొత్తం మరణాల సంఖ్య 87కి చేరింది. కొత్త కేసుల సంఖ్య పెరిగినప్పటికీ, గత 24 గంటల్లో 991 మంది పాజిటివ్ బాధితులు కోలుకున్నారు. దీంతో దేశంలో మొత్తం కోలుకున్న వారి సంఖ్య 11,967కి పెరిగింది. రాష్ట్రాల వారీగా క్రియాశీల కేసుల విషయానికి వస్తే, కేరళలో 2,109 కేసులతో మొదటి స్థానంలో కొనసాగుతోంది. తరువాత గుజరాత్ (1,437), ఢిల్లీ (672) ఉన్నాయి. మహారాష్ట్రలో 613, కర్ణాటకలో 527, ఉత్తరప్రదేశ్‌లో 248, తమిళనాడులో 232, రాజస్థాన్‌లో 180, ఆంధ్రప్రదేశ్‌లో 102 క్రియాశీల కేసులు ఉన్నాయి. అటు మణిపూర్ కూడా కొత్తగా ఐదు కేసులు రిపోర్ట్ చేసింది. ఇంఫాల్ ఈస్ట్ ప్రాంతంలో మూడు, ఇంఫాల్ వెస్ట్ ప్రాంతంలో రెండు కేసులు నమోదు అయ్యాయి. మొత్తం 15 నమూనాలు పరీక్షించబడ్డాయని ఆరోగ్య అధికారులు తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలో రోజువారీగా 30-35 కొత్త కేసులు నమోదు అవుతూ ఉన్నాయి. రాజస్థాన్ ఆరోగ్య శాఖ డాక్టర్ రవి ప్రకాశ్ శర్మ చెప్పిన ప్రకారం, తాజాగా మరణించిన ఒక రోగి ట్యూబర్క్యులోసిస్ సమస్యతో కూడా బాధపడుతున్నాడు. సిక్కిం, హర్యానా, తమిళనాడు రాష్ట్రాల్లో కొద్దిగా కేసుల సంఖ్య పెరిగినట్లు గమనించబడింది. అయితే అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, లడాక్, మిజోరం, పంజాబ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో ఈరోజు కొత్త కేసులు నమోదు కాలేదు.

ఆరోగ్య శాఖ అధికారులు దేశవ్యాప్తంగా పరీక్షలు, కుక్కెనికేషన్, చికిత్స కార్యక్రమాలు తేలికపరచకపోవడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. కరోనా వైరస్ వ్యాప్తిని ఆపేందుకు ప్రజల సజాగ్రత, కట్టుదిట్టమైన నిబంధనలు పాటించడం అవసరం అని వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త వేరియంట్ లు, వైరస్ స్ప్రెడ్ గురించి అప్రమత్తంగా ఉండి, కొవిడ్ ప్రతిఘటన చర్యలను మరింతగా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. కరోనా సంక్షోభం పూర్తిగా ముగియకపోవడంతో దేశంలోని ప్రజలు హెల్త్ ప్రాటోకాల్‌లను కఠినంగా పాటించి, కస్టమర్ నిబంధనలు పాటించాలి. ఆరోగ్య పరిరక్షణలో నిరంతర శ్రద్ధ అవసరం అని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# 2026 ఎన్నికల ముందు లండన్‌లో కీలక సమావేశం

### బంగ్లాదేశ్ తాత్కాలిక అధికారి యూనస్, బీఎన్‌పీ నేత తారిక్ రెహామాన్ భేటీ



**టీపీఎన్ ప్రతినిధి | ధాకా:** బంగ్లాదేశ్‌లో రాజకీయంగా కీలక పరిణామం చోటు చేసుకుంది. తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (BNP) కార్యనిర్వాహక అధ్యక్షుడు తారిక్ రెహమాన్ ను జూన్ 13, 2025న లండన్‌లో కలిసి మాట్లాడారు. ఈ భేటీ 2026 లో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల క్రమంలో గణనీయమైన మలుపుగా చూడబడుతోంది. బంగ్లాదేశ్ ప్రభుత్వ మీడియా విభాగం విడుదల చేసిన ఫొటోల్లో యూనస్ మరియు తారిక్ రెహమాన్ చిరునవ్వులు చిందించుతూ చేతులు కలుపుతున్న దృశ్యాలు కనిపించాయి. గతంలో తాత్కాలిక ప్రభుత్వం మరియు BNP మధ్య ఉన్న ఉద్వేగపూరిత సంబంధాల క్రమంలో ఈ హర్షాతిరేక భావాలు కొత్త ఆశావహ సంకేతాలను ఇస్తున్నాయి. తారిక్ రెహమాన్, మాజీ ప్రధాని ఖలేదా జియా కుమారుడు, ప్రస్తుతం BNP కి నాయకత్వం వహిస్తున్నారు. ఈ పార్టీ వచ్చే ఎన్నికల్లో ప్రధాన పోటీదారుగా భావించబడుతోంది. 2024 ఆగస్టులో విద్యార్థి ఉద్యమాల మధ్య తూర్పు ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి తప్పుకోవడం, 15 ఏళ్ల సుదీర్ఘ పాలనకు ముగింపు కలిగించింది. ఆమె పాలనపై మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు, న్యాయవ్యవస్థ రాజకీయీకరణ విమర్శలకు గురయ్యాయి. అయితే ఎన్నికల తేది ఇప్పటికీ వివాదాస్పదంగా ఉంది. యూనస్ ప్రభుత్వం ఏప్రిల్ 2026లో ఎన్నికలు నిర్వహించవచ్చని సూచించినప్పటికీ, BNP మాత్రం ఫిబ్రవరిలో రమజాన్ నెల ప్రారంభానికి ముందే ఎన్నికలు కావాలంటోంది. తాత్కాలిక మంత్రివర్గ సభ్యులు, ముఖ్యంగా ఖలీల్ ఉర్ రెహమాన్, శాసన, న్యాయ సంస్కరణలలో పురోగతి కనిపిస్తే ఎన్నికలు ముందుగానే నిర్వహించవచ్చని సూచించారు. BNP కీలక నేత అమీర్ ఖస్రు మహ్మద్ చౌధరి కూడా ఈ విషయంలో త్వరలో సమ్మతి సాధించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యూనస్, 84 ఏళ్ల నోబెల్ శాంతి బహుమతి గ్రహీత. విద్యార్థుల ఉద్యమాల అనంతరం తాత్కాలిక అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటివరకు పదవిలో ఉన్న షేక్ హసీనా ప్రజల ఒత్తిడితో హెలికాప్టరులో దేశం విడిచారు. యూనస్ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిపాలనా వ్యవస్థలను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. రాజకీయ అస్థిరత మళ్లీ ఊపందుకుంటే ఇప్పటికే సాధించిన పురోగతికి ముప్పు పొంచి ఉన్నదని అధికారులు హెచ్చరిస్తున్నారు. లండన్‌లో యూనస్ మరియు తారిక్ రెహమాన్ మధ్య జరిగిన భేటీ రాజకీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు మరియు నిర్దోష, పారదర్శక ఎన్నికలు నిర్వహించేందుకు దోహదపడే కీలక దశగా పరిగణించబడుతోంది. రెండు పక్షాలు కూడా ఓ విధంగా సమ్మతి, చర్చలు మరియు రాజీ దిశగా ముందుకెళ్తున్న సూచనలు కనిపిస్తున్నాయి. 2026 ఎన్నికలు బంగ్లాదేశ్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే కీలక మలుపు కావడంతో, దేశవ్యాప్తంగా ప్రజలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు ఈ పరిణామాలపై కళ్లుదూస్తున్నారు. దేశ ప్రజాస్వామ్య పునర్నిర్మాణంలో ఇది చారిత్రాత్మక సందర్భంగా నిలవనుంది.

# ఓవైస్ మెటల్: రెయర్ ఎర్త్ ఆధారిత SME స్టాక్‌పై లోతైన విశ్లేషణ

ఈ వారం మనం చర్చించబోయే కంపెనీ ఓవైస్ మెటల్ అండ్ మినరల్ ప్రాసెసింగ్ లిమిటెడ్. ఇది మధ్యప్రదేశ్‌లో ఉన్న ఒక సంస్థ. ఈ సంస్థ ఖనిజాలు మరియు లోహాల తయారీ మరియు ప్రాసెసింగ్‌లో నిమగ్నమై ఉంది. ఈ కంపెనీ స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయిన తర్వాత భారీ హైప్ కారణంగా రూ.1569 వరకు ఎగబాకింది. ప్రస్తుతం ఈ కంపెనీ షేర్ ధర రూ.686.85 వద్ద ఉంది. దీనికి ప్రధాన కారణం – ఇది భారతదేశంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్‌తో నేరుగా లేదా పరోక్షంగా సంబంధం ఉన్న ఏకైక లిస్టెడ్ కంపెనీ కావడం.

రేర్ ఎర్త్స్ అనేవి ఈ కాలంలో టెక్నాలజీ రంగానికి అత్యంత అవసరమైనవి. భారతదేశం ఇప్పటి వరకు ఇవన్నీ చైనా నుంచే దిగుమతి చేసుకుంటోంది. అయితే చైనా తాజాగా భారత్‌కు రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ సరఫరాను నిలిపి వేసింది. సెల్‌ఫోన్లు, కంప్యూటర్ హార్డ్ డ్రైవ్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, టెలివిజన్లు మరియు రక్షణ వ్యవస్థలో వీటి ప్రాధాన్యం అపారంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాలు ప్రకటించబోతోంది. ఇది కంపెనీకి ఎంతో పెద్ద అవకాశం కావచ్చు. అయితే ఈ అవకాశాన్ని కంపెనీ ఎంతవరకు వాడుకుంటుందో కాలమే నిర్ణయిస్తుంది.

### ఇప్పుడే కొనవచ్చా?

ప్రస్తుత ధర ₹686.85 వద్ద PE రేషియో 26.56, ఇది ఇండస్ట్రీ PE అయిన 21 కంటే ఎక్కువ. కానీ రేర్ ఎర్త్ అనేది సన్‌రైజ్ ఇండస్ట్రీ (Sunrise Industry) కావడం వల్ల PE రీ-రేటింగ్కు అవకాశం ఉంది. ఒకవేళ PE ని 30గా అంచనా వేసినా, ₹25.86 EPS కు ఆధారంగా కంపెనీ అంతర్గత విలువ (Intrinsic Value) సుమారు ₹775 వస్తుంది. ఈ షేరు మార్చి 18, 2025 న కనిష్ట స్థాయి అయిన ₹455 నుండి ఇప్పుడు ₹686.85 కి వచ్చేసింది.

**పెట్టుబడి వ్యూహం:** పెద్ద గిరాట్లలో మాత్రమే కొనుగోలు చేయాలి. SIP విధానంలో దశలవారీగా కొనుగోలు చేయడం మంచిది ఒక్కసారిగా భారీగా కొనుగోలు చేయడాన్ని నివారించండి

**చివరి మాట:** ఓ రిస్క్ అంశం కూడా ఉంది. ఈ కంపెనీ రాజస్థాన్‌లోని ఓ బంగారు గనికి లైసెన్స్ కోసమే రూ.100 కోట్ల ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లించింది. అయితే ఆ గనులపై ఓ ఆస్ట్రేలియా కంపెనీ కేంద్ర ప్రభుత్వంపై లీగల్ చర్యలు ప్రారంభించింది. ఇది భవిష్యత్తులో కంపెనీపై ప్రభావం చూపొచ్చు. ఈ సంఘటన తర్వాత షేరు ధర ₹455కి పడిపోయింది. కానీ మంచి ఫలితాల కారణంగా మళ్లీ ₹686కి చేరుకుంది.




**ప్రాథమిక సమాచారం:**

| | |
|---|---|
| ఫేస్ వాల్యూ: | ₹10 |
| కంపెనీ క్యాపిటల్: | ₹18.18 కోట్లు |
| మార్కెట్ క్యాప్: | ₹1248 కోట్లు |
| ఈపీఎస్ (EPS): | ₹25.86 |
| 52 వారాల గరిష్ఠ ధర: | ₹1569 |
| 13-06-2025 నాటికి ధర: | ₹686.85 |
| కంపెనీ SME గ్రూప్‌లో BSEలో లిస్ట్ అయింది, ట్రేడబుల్ లాట్ | – 100 షేర్లు. |

**తాజా ఆర్థిక ఫలితాలు (31-03-2025):**

| అంశం | 2024 (₹ కోట్లు) | 2025 (₹ కోట్లు) | వృద్ధి శాతం |
|---|---|---|---|
| అమ్మకాలు | 80 | 213 | 166% |
| నికర లాభం | 15.46 | 47 | 204% |
| ఈపీఎస్ (EPS) | ₹11.41 | ₹25.86 | – |

విశ్లేషణ: పాలేటి హరి ప్రసాద్
ఫండమెంటల్ అనలిస్ట్
+91 8179656259

## ఇండియా ఎగుమతులు 2025-26లో $900 బిలియన్ దాటి చేరనున్నాయి : పీయూష్ గోయల్



గ్లోబల్ ఆర్థిక అనిశ్చితుల మధ్య 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇండియా గూడ్స్ మరియు సర్వీసెస్ ఎగుమతులు $900 బిలియన్‌ను దాటుతాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. జూన్ 11, 2025న స్టాక్‌హోంలో భారత వ్యాపార ప్రతినిధులతో సమావేశమైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ, రెడ్ సీ ప్రాంతంలో కొనసాగుతున్న సంక్షోభం వంటి సమస్యల మధ్య ఈ విజయాన్ని భారత్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. 2024-25లో భారత ఎగుమతులు $825 బిలియన్‌తో ఇప్పటివరకు ఎప్పుడూ లేని రికార్డు స్థాయికి చేరినట్లు గోయల్ తెలిపారు. 2023-24లో ఇది $778 బిలియన్ ఉండగా, ఒకే ఏడాదిలో భారీ వృద్ధి కనిపించింది. “గత ఏడాది $825 బిలియన్ ఎగుమతులు చేశాం. ప్రస్తుత గ్లోబల్ అస్థిరతల మధ్య $900 బిలియన్‌ను దాటుతామని నమ్మకంగా చెప్పగలం,” అని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా గోయల్ స్వీడన్ వాణిజ్య మంత్రితో సమావేశమై ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణపై చర్చించారు. ప్రస్తుతం అమెరికా భారత్‌కి అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగుతోంది. ఇది వరుసగా నాలుగో సంవత్సరం కూడా అలాగే కొనసాగుతోంది. భారత ఎగుమతిదారుల సమాఖ్య (FIEO) కూడా ఈ ఉత్సాహాన్ని పంచుకుంటూ, 2025-26లో 21% వృద్ధిరేటుతో భారత ఎగుమతులు $1 ట్రిలియన్ మార్క్‌ను చేరుతాయని అంచనా వేసింది. ప్రపంచ రాజకీయం, ఆర్థికంగా అనిశ్చితులు ఉన్నప్పటికీ, భారత్ తన ఎగుమతుల ప్రాతిపదికను విస్తరించుకుంటూ, తయారీ మరియు సేవా రంగాల పెరుగుదలపై దృష్టి పెట్టడం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయి. ఈ వృద్ధిని కొనసాగించేందుకు, ప్రభుత్వ వ్యూహాత్మక చర్యలు, వ్యాపార మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర్జాతీయ సహకారాలపై దృష్టి అవసరం అని గోయల్ పేర్కొన్నారు.

# మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల మధ్య చమురు ధరలు పెరుగుదల.. నష్టాల్లోకి స్టాక్ మార్కెట్లు..!





ఇజ్రాయెల్ ఇటీవలి ఇరాన్‌పై చేసిన అణు, సైనిక స్థావరాల దాడుల నేపథ్యంలో, ప్రపంచ చమురు సరఫరా అంతరాయం చెందవచ్చన్న భయంతో చమురు ధరలు శుక్రవారం తీవ్రంగా పెరిగాయి. దీనివల్ల ప్రపంచ స్టాక్ మార్కెట్లు పడిపోయాయి, మదుపర్లలో ఆందోళన పెరిగింది. అమెరికా క్రూడ్ చమురు ధర 7.1% పెరిగి బారెల్‌కు $72.88కి చేరింది. అంతర్జాతీయ బెంచ్‌మార్క్ అయిన బ్రెంట్ క్రూడ్ ధర 7.2% పెరిగి బారెల్‌కు $74.32కి ఎగబాకింది. ఇరాన్ ఒక ప్రధాన చమురు ఉత్పత్తిదారిగా ఉండి పాశ్చాత్య ఆంక్షల మధ్యన కొద్దిపాటి ఎగుమతులు మాత్రమే చేస్తోంది. కానీ ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగితే, ఇరాన్ చమురు ఎగుమతులు మరింత తగ్గే అవకాశం ఉంది. ఇది ప్రపంచవ్యాప్తంగా చమురు, పెట్రోల్ ధరలను మరింత పెంచవచ్చు.

ఈ ధరల పెరుగుదల నేపథ్యంలో విశ్లేషకులు అప్రమత్తంగా ఉన్నారు. S&P గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్‌లో నికటకాల చమురు పరిశోధన విభాగాధిపతి రిచర్డ్ జోస్విక్ మాట్లాడుతూ, ఇంతకుముందు ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరిగిన ఘర్షణల్లో కూడా ప్రారంభంలో ధరలు పెరిగి, తర్వాత ఉద్రిక్తతలు తగ్గగానే మళ్లీ స్థిరమయ్యాయని గుర్తుచేశారు.

వాల్‌స్ట్రీట్‌లో మార్కెట్లు ఈ అనిశ్చితిని ప్రతిబింబించాయి. S&P 500 సూచిక 0.7% పడిపోయింది. డౌ జోన్స్ ఇండస్ట్రియల్ ఏవరేజ్ 508 పాయింట్లు (1.2%) తగ్గగా, నాస్‌డాక్ 0.8% నష్టపోయింది. ఇటీవలి లాభాల అనంతరం మార్కెట్లు తిరిగి దిగజారాయి.

### ఇండియాలో కూడా మార్కెట్లు

ప్రపంచ ప్రభావానికి లోనయ్యాయి. BSE సెన్సెక్స్ 573.38 పాయింట్లు (0.70%) పడిపోయి 81,118.60 వద్ద ముగిసింది. NSE నిఫ్టీ 169.60 పాయింట్లు (0.68%) నష్టపోయి 24,718.60 వద్ద స్థిరపడింది. వారాంతంలో సెన్సెక్స్ 1.30%, నిఫ్టీ 1.13% నష్టాల్లో ముగిశాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై మదుపర్లు కన్నుపెడుతున్నారు. ఈ పరిణామాలు చమురు మార్కెట్‌తో పాటు, గ్లోబల్ ఆర్థిక స్థిరత్వంపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# గ్లోబల్ ట్యాక్స్ ఆపరేషన్లకు కొత్త కేంద్రంగా భారత్..!




భారత్ ఇప్పుడు ప్రగతిశీలమైన పన్ను (Tax) కార్యకలాపాల నిర్వహణలో ప్రపంచస్థాయిలో కీలక కేంద్రంగా మారుతోంది. అంతర్జాతీయ కంపెనీలు వారి క్లిష్టమైన పన్ను విధానాలను నిర్వహించేందుకు భారత్‌లో స్థాపించిన గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ (GCCs) పై అధికంగా ఆధారపడుతున్నాయి. డెలాయిట్ సంస్థ విడుదల చేసిన తాజా వైట్‌పేపర్ "Transforming Global Tax Functions: The GCC Advantage" ప్రకారం, భారత్‌లోని ఈ కేంద్రాలు కేవలం సహాయ కేంద్రాలుగా మాత్రమే కాకుండా, ఇప్పుడు వ్యూహాత్మక పన్ను నాయకత్వానికి మార్గదర్శకంగా మారుతున్నాయి.

సాంప్రదాయంగా, కార్పొరేట్ పన్నులు, పరోక్ష పన్నులు, ట్రాన్స్ఫర్ ప్రైసింగ్ మరియు లిటిగేషన్ సపోర్ట్ వంటి అంశాలను ప్రధాన కార్యాలయాలే నిర్వహించేవి. అయితే, డెలాయిట్ ఇండియా భాగస్వామి మనీషా గుప్తా రచించిన నివేదిక ప్రకారం, ప్రస్తుతం భారతదేశంలోని GCCలు గ్లోబల్ ట్యాక్స్ స్ట్రాటజీలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అనేక అంతర్జాతీయ కంపెనీలు ఇప్పుడు ట్యాక్స్-స్పెసిఫిక్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (CoEs) ను భారత్‌లో ఏర్పాటుచేస్తున్నాయి. దీనివల్ల స్థానిక ప్రతిభ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు ఖర్చుల నిర్వహణలో సమర్థతను ఉపయోగించి, విభిన్న దేశాలలో పన్ను విధానాలను సులభతరం చేస్తున్నారు.

“భారతదేశంలోని GCCలు గ్లోబల్ ట్యాక్స్ వ్యవస్థలో విడివడలేని భాగంగా మారాయి,” నివేదిక చెబుతోంది. ఆసక్తికరంగా, 76% మంది ప్రతిస్పందకులు ఇప్పటికే గ్లోబల్ ట్యాక్స్ కార్యకలాపాలను భారత్ నుంచే నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ఇది భారత్ ఈ రంగంలో ఎంతటి నాయకత్వ స్థానాన్ని పొందిందో సూచిస్తుంది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1,700కి పైగా GCCలు ఉన్నాయి, వీటిలో 1.9 మిలియన్ మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. 2024లో ఈ రంగం ద్వారా రూ.64.6 బిలియన్ ఆదాయం లభించింది. బెంగళూరు, హైదరాబాద్, పుణె, చెన్నై, ముంబయి, ఢిల్లీ-ఎన్‌సీఆర్ వంటి నగరాలు ఈ కేంద్రాలకు ప్రధాన గమ్యస్థలాలుగా మారాయి. 2030 నాటికి ఈ రంగం రూ.105 బిలియన్‌కు పెరిగే అవకాశం ఉంది, అలాగే కేంద్రాల సంఖ్య 2,400కి మరియు ఉద్యోగుల సంఖ్య 2.8 మిలియన్‌కు పెరగనుంది.

డిజిటల్ మార్పులు మరియు భౌగోళిక విస్తరణలో భారత్ కీలకంగా మారుతోంది. ప్రస్తుతం మొత్తం డిజిటల్ పన్ను చొరవలలో సుమారు 40% భారత్ నుంచే జరుగుతున్నాయి. జర్మనీ, యూకే, జపాన్, నార్డిక్ దేశాల వంటి కొత్త దేశాలు కూడా భారత్‌లో తమ GCCలను ఏర్పాటు చేస్తున్నాయి, ఇది భారత్ ప్రతిభపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తుంది.

మొత్తానికి, భారత్‌లోని GCCలు ఇప్పుడు తక్కువ స్థాయి ప్రాసెసింగ్ పనుల నుంచి హై-వాల్యూ, జ్ఞానాధారిత రంగాలైన అనాలిటిక్స్, కంప్లయిన్స్, ఇన్నోవేషన్ వంటి వాటికి మారుతూ, దేశాన్ని గ్లోబల్ ట్యాక్స్ శక్తిగా స్థిరపరిచాయి.



## హైదరాబాద్‌లో భారత్, కివీస్ టీ20 మ్యాచ్..


హైదరాబాద్ క్రికెట్ ఫ్యాన్స్ కు గుడ్ న్యూస్. ఉప్పల్ లో ఉన్న రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం మరో ధనాధన్ పోరుకు ఆతిథ్యమివ్వనుంది. వచ్చే ఏడాది జనవరిలో భారత పర్యటనకు రానున్న న్యూజిలాండ్ తో టీమ్ ఇండియా ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ ఆడనుంది. మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడేందుకు గాను కివీస్ జట్టు జనవరిలో భారత్‌కు రానుంది. ఈ మేరకు బీసీసీఐ.. హైదరాబాద్‌తో పాటు జైపూర్, మొహాలి, ఇండోర్, రాజ్‌కోట్, గువహతి, త్రివేండ్రం, నాగ్‌పూర్ వేదికలను ఖరారు చేసినట్టు సమాచారం. శనివారం జరుగబోయే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనంతరం ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ అనౌన్స్ చేయనుంది. ఉప్పల్‌లో చివరిసారిగా భారత్.. లాస్ట్ టైమ్ అక్టోబర్‌లో బంగ్లాదేశ్ తో మ్యాచ్ ఆడగా ఆ పోరులో టీమ్ ఇండియా ఏకంగా పొట్టి క్రికెట్‌లో తమ అత్యధిక పరుగుల రికార్డును నమోదు చేసిన విషయం తెలిసిందే.

## మార్క్రమ్ సెంచరీ వండర్..




లార్డ్స్ వేదికగా జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. 27 ఏళ్ల తర్వాత ఐసీసీ ట్రోఫీ సాధించి చరిత్ర సృష్టించింది. మూడో రోజు ఆటలో సౌతాఫ్రికా క్రికెటర్ ఐదెన్ మార్క్రమ్ తన బ్యాటింగ్ తో అదరగొట్టాడు. కీలక సమయంలో సెంచరీ చేసి తమ టీమ్ కు అపూర్వ విజయాన్ని అందించాడు. సౌతాఫ్రికా తరఫున ఐసీసీ ఈవెంట్ ఫైనల్ మ్యాచ్లో శతకం బాదిన తొలి బ్యాటర్ గా రికార్డు క్రియేట్ చేశారు. ఇక ఈ మ్యాచ్లో ఫస్ట్ ఇన్నింగ్స్ లో డకౌట్ అయిన ఎయిడెన్ మారక్రమ్.. సెకండ్ ఇన్నింగ్స్ మాత్రం అదర గొట్టాడు. 159 బంతుల్లో 136 రన్స్ తో ఔట్ అయ్యారు. కాగా పలు రికార్డ్స్ ను తన పేరిట లిఖించుకున్నాడు. తన కెరీర్లోనే అతడు ఆడిన గొప్ప ఇన్నింగ్స్ గా ఇది నిలిచిపోతుందని చెప్పొచ్చు. కీలక దశలో సౌతాఫ్రికా తరఫున అద్భుత ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు.

## అర్జున్ టీమ్‌కే వరల్డ్ ర్యాపిడ్ టైటిల్..



ప్రపంచ ర్యాపిడ్ టీమ్ టైటిల్ ను ఎంజీడీ-1 టీమ్ సొంతం చేసుకుంది. తాజాగా 12వ రౌండ్ లో 3.5-2.5 తో మాల్కమ్స్ మేట్స్ పై ఎంజీడీ-1 గెలిచింది. మొత్తం 21 పాయింట్లతో టాప్ పొజిషన్ లో నిలిచింది. ఆఖరి రౌండ్ లో అర్జున్ ఇరిగేశి, ప్రణవ్ సక్సెస్ సాధించగా.. డేవిడ్ గుజారియో, లియోన్ ల్యూక్, స్టావౌలా గేమ్స్ డ్రా అయ్యాయి. వరుసగా 11 గేమ్స్ నెగ్గిన అథర్వ చివరి గేమ్ లో మాత్రం ఓటమి. ఎంజీడీ-1 టీమ్ లో పెంటేల హరికృష్ణ కూడా వన్ ఆఫ్ ద మెంబర్. ఇక హెక్సామైండ్ టీమ్ 20 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. ఇతర దేశాల ప్లేయర్స్ జట్లుగా విడిపోయి ఈ టోర్నీలో పార్టిసిపేట్ చేశారు.




# 27 ఏళ్ల కల నిజమైన క్షణం..


# సౌత్ ఆఫ్రికా సంచలన విజయం

సౌతాఫ్రికా సంచలన విజయం సాధించింది. 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన దక్షిణాఫ్రికా.. 27 ఏళ్ల వెయిటింగ్ కు శుభం కార్డు వేసింది. రెండో ఐసీసీ టైటిల్ ను సొంతం చేసుకుని తన సత్తా చాటింది. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025 కప్ ను దక్కించుకుంది. మార్క్రమ్ సెన్సేషనల్ సెంచరీతో లార్డ్స్ లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా విజయం సాధించింది. శనివారం ముగిసిన మ్యాచ్ లో ఈ జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా విజయంతో భారత అభిమానులు ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఎందుకంటే 2023 డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియాను ఓడించే ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. అందుకే ఇప్పుడు ఆసీస్ ఓటమిని ఫ్యాన్స్ సెలబ్రేట్ చేసుకుంటున్నారు. 282 పరుగుల టార్గెట్.. అసలే సీమ్, స్వింగ్ కు అనుకూలిస్తూ, పేసర్లకు సహకరిస్తున్న పిచ్.. మరోపక్క కమిన్స్, హేజిల్ వుడ్, స్టార్క్ లాంటి డేంజరస్ పేసర్లు.. ఈ పరిస్థితుల్లో దక్షిణాఫ్రికా గెలుస్తుందన్న అంచనాలు పెద్దగా లేవు. ఆసీస్ మరోసారి డబ్ల్యూటీసీ టైటిల్ నిలబెట్టుకుంటుందనే అనిపించింది. కానీ మార్క్రమ్ అద్భుతం చేశాడు. అసాధారణ సెంచరీతో టీమ్ ను గెలిపించాడు. దక్షిణాఫ్రికా ఛేజింగ్ లో రికిల్టన్ మూడో ఓవర్లోనే ఔట్ అయ్యారు. ముల్డర్ ఇన్నింగ్స్ కు స్టార్క్ తెరదించాడు. ఆ దశలో మార్క్రమ్, కెప్టెన్ బవుమా గొప్పగా పోరాడారు. ఒక్కో పరుగు చేస్తూ.. ఒక్కో బౌండరీ సాధిస్తూ ఇటుకపై ఇటుక పేర్చినట్లు ఇన్నింగ్స్ నిర్మించారు. మార్క్రమ్ సెంచరీ కంప్లీట్ చేసుకోగా.. బవుమా హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు.

వీళ్లిద్దరూ క్రీజులో ఉండగా మూడో రోజును సఫారీ జట్టు 213/2తో కంప్లీట్ చేసింది. హిస్టరీ క్రియేట్ చేసేందుకు 69 పరుగులే అవసరమైన దశలో నాలుగో రోజు బ్యాటింగ్ కొనసాగించింది దక్షిణాఫ్రికా. బవుమాను కమిన్స్ త్వరగానే ఔట్ చేశాడు. కానీ స్టబ్స్, బెడింగ్ హమ్ తో కలిసి మార్క్రమ్ పోరాటం కొనసాగించాడు. విక్టరీకి దక్షిణాఫ్రికా చేరువైన తర్వాత మార్క్రమ్ ఔటయ్యాడు. బెడింగ్ హమ్, వెరీన్ కలిసి మ్యాచ్ కంప్లీట్ చేశారు. డబ్ల్యూటీసీ ఫైనల్ లో ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ లు ముగిసే సరికి ఆస్ట్రేలియా టీమ్ దే ఆధిపత్యం. తొలి ఇన్నింగ్స్ లో ఆసీస్ 74 పరుగుల కీలక ఆధిక్యం సాధించింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ కు దిగిన ఆసీస్ 212 పరుగులకే ఆలౌటైంది. బ్యూ వెబ్ స్టర్, స్టీవ్ స్మిత్ ఆసీస్ ను ఆదుకున్నారు.


సఫారీ బౌలర్లలో రబాడ 5 వికెట్లతో చెలరేగాడు. యాన్సెన్ 3 వికెట్లు తీసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్ లో దక్షిణాఫ్రికా 138 పరుగులకే కుప్పకూలింది. బెడింగ్ హమ్, కెప్టెన్ బవుమా మాత్రమే కాస్త రాణించారు. ఆసీస్ కెప్టెన్ కమిన్స్ 6 వికెట్లతో సౌతాఫ్రికాను దెబ్బకొట్టాడు. స్టార్క్ 2 వికెట్లు తీశాడు. హేజిల్ వుడ్ ఓ వికెట్ పడగొట్టాడు. దీంతో దక్షిణాఫ్రికా ఆసీస్ కు 74 పరుగుల ఆధిక్యాన్ని కోల్పోయింది. రెండో ఇన్నింగ్స్ లో కంగారూ జట్టును దక్షిణాఫ్రికా పడగొట్టింది. రబాడ 4, ఎంగిడి 3 వికెట్లతో సత్తాచాటడంతో ఆసీస్ 207 పరుగులకే ఆలౌటైంది. ఆ టీమ్ లో స్టార్క్, అలెక్స్ కేరీ పోరాడారు. దీంతో సౌత్ ఆఫ్రికా అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది.

## బౌండరీ క్యాచ్‌లపై నయా రూల్స్..




మెరిల్బోర్న్ క్రికెట్ క్లబ్ క్రికెట్ లో కొత్త రూల్ ను తీసుకురానుంది. బౌండరీ లైన్ దగ్గర ఫీల్డర్లు అందుకునే క్యాచ్ లో మార్పు చేసింది. ఈ కొత్త రూల్ ను ఈనెలలోనే అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ రూల్స్ లో చేర్చనుంది. అయితే ఇది 2026 అక్టోబర్లో అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం క్రికెట్ లో ఫీల్డర్లు, బౌండరీలైన్ దాటి బంతిని పట్టుకొని పలుమార్లు గాల్లోకి విసిరి, ఆ తర్వాత లైన్ లోపలకు వచ్చి క్యాచ్ పూర్తి చేస్తుంటారు. దీన్ని ఇప్పుడు ఔట్ గా పరిగణిస్తు న్నారు. అయితే ఇలాంటి క్యాచ్లు ఔట్ గా కన్సిడర్ చేయడంపై పలువురు అభ్యంతరం తెలుపుతు న్నారు. ఇది కరెక్ట్ కాదంటూ అభిప్రాయపడు తున్నారు. దీంతో ఇకపై అలాంటి క్యాచ్ లు చెల్లవని ఎమ్సీసీ స్పష్టం చేసింది. ఫీల్డర్ బౌండరీ లైన్ బయటకు వెళ్లి గాల్లో బంతి అందుకుంటే, ఒకే ప్రయత్నంలో దాన్ని తిరిగి లోపలికి విసరాలి. ఇలా విసిరిన బంతిని వెంటనే లైన్ లోపలికి వచ్చి పట్టుకోవాలి. అప్పుడే అది క్యాచ్ ఔట్ గా పరిగణిస్తారు. ఒకవేళ బౌండరీ లైన్ బయట నుంచి బంతిని రెండు సార్లు గాల్లోకి విసిరితే అది సిక్స్ గా పరిగణి స్తారు. అంటే బౌండరీ లైన్ బయట ఫీల్డర్, బం తిని ఒకేసారి తాకాలి అన్నమాట. రెండుసార్లు గాల్లోకి ఎగురవేయండం ఇకపై కుదరదు. ఈ నయా రూల్ 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ కొత్త ఎడిషన్ లో భాగంగా శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య జూన్ 17న జరగనున్న ఫస్ట్ టెస్టు నుంచి అమలు కానుంది.

## డుప్లెసిస్ అదిరిపోయే క్యాచ్..




మేజర్ లీగ్ క్రికెట్ 2025 సీజన్‌లో దక్షిణాఫ్రికా వెటరన్ క్రికెటర్, టెక్సాస్ సూపర్ కింగ్స్ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందరినీ సర్ ప్రైజ్ చేశారు. 40 ఏళ్ల వయసులోనూ యాక్టివ్ గా ఒక స్టన్నింగ్ వన్-హ్యాండెడ్ క్యాచ్ తో అభిమానులను మెస్మరైజ్ చేశాడు. ఈ అద్భుత ఘటన తాజాగా ఓక్‌లాండ్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో చోటుచేసుకుంది. ఎంఐ న్యూయార్క్ ఇన్నింగ్స్‌లో 14వ ఓవర్ వేసిన ఆడమ్ మిల్నే బౌలింగ్ లో అప్ప టికే 21 బంతుల్లో 38 పరుగులు చేసి దూకుడుగా ఆడుతున్న మైఖేల్ బ్రేస్‌వెల్ భారీ షాట్‌కు ట్రై చేశారు. బంతిని ఆఫ్-సైడ్ మీదుగా గాల్లోకి లేపాడు. వైడ్ మిడ్-ఆఫ్ ప్లేస్ లో ఫీల్డింగ్ చేస్తున్న డుప్లెసిస్... అమాంతం కుడివైపుకు గాల్లో డైవ్ చేస్తూ ఒంటిచేత్తో బంతిని పట్టుకున్నాడు. ఈ క్రేజీ క్యాచ్ తో బ్రేస్‌వెల్ డేంజరస్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. డుప్లెసిస్ పట్టిన ఈ క్యాచ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. స్టేడియంలోని ప్రేక్షకులు ఒక్కసారిగా కేరింతలతో హోరెత్తించారు. ఈ క్యాచ్ వీడియో సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్‌గా మారింది.

## రెండు దశలలో రంజీట్రోఫీ దేశవాళీ టోర్నీలో మార్పులు

న్యూఢిల్లీ: ఈసారి రంజీ ట్రోఫీ (2025-26) అక్టోబరు 15 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు రెండు దశలలో జరగనుంది. ఈమేరకు శనివారం జరిగిన బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్ణయించింది. అలాగే ఈ సీజన్ రంజీట్రోఫీలో మార్పులు కూడా చోటు చేసుకోనున్నాయి. వచ్చే సీజన్‌నుంచి ప్లేట్‌గ్రూపు నుంచి ఎలీట్‌కు ఒక్కోజట్టు మాత్రమే పదోన్నతి, రెలిగేషన్ అవనున్నాయి. రంజీ తొలి దశ అక్టోబరు 15 నుంచి నవంబరు 19 వరకు, రెండో దశ జనవరి 22 నుంచి ఫిబ్రవరి ఒకటి వరకు నిర్వహిస్తారు. నాకౌట్ ఫిబ్రవరి 6 నుంచి 28 వరకు జరుగుతుంది. దులీప్ ట్రోఫీని ఆగస్టు 28 నుంచి సెప్టెంబరు 15 వరకు నిర్వహిస్తారు. ఇరానీ కప్ అక్టోబరు ఒకటి నుంచి 5 వరకు జరుగుతుంది. ముస్తాక్ అలీ టోర్నీలో సూపర్ లీగ్ విధానాన్ని ప్రవేశపెడుతున్నారు. అలాగే ప్లేట్ గ్రూప్‌నూ పునఃపవేశపెడుతున్నారు.

## ఢిల్లీ చెస్ విజేత అభిజిత్



న్యూఢిల్లీ: ఢిల్లీ ఓపెన్ చెస్ టైటిల్‌ను భారత జీఎం అభిజిత్ గుప్తా (8.5 పాయింట్లు) సొంతం చేసుకున్నాడు. 9వ రౌండ్‌లో మిహాయిల్ (బెలారస్)పై కీలక విజయం సాధించిన అభిజిత్.. ఇంటర్నేషనల్ మాస్టర్ అరోనిక్ ఘోష్‌తో చివరి రౌండ్‌ను డ్రా చేసుకున్నాడు. నికీ టెన్కో (బెలారస్) రెండో, భారత గ్రాండ్‌మాస్టర్ దీప్తాయన్ ఘోష్ మూడో స్థానంలో నిలిచారు.

# కావ్య మారన్‌తో అనిరుధ్ పెళ్లి?



టీమ్ క్లారిటీ..కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ గురించి సౌత్ ఇండియన్ ఆడియన్స్ కి కొత్తగా పరిచయం అక్కర్లేదు. అనిరుధ్ కెరీర్ ను స్టార్ట్ చేసిన దగ్గరనుంచి.. అతనికి ఎవరో ఒక స్టార్ తో లవ్ స్టోరీ రూమర్స్ వస్తూనే ఉన్నాయి. కోలీవుడ్ హీరోయిన్ కమ్ సింగర్ ఆండ్రియా జెర్మియాతో అనిరుధ్ లవ్ లో ఉన్నారని అందరికీ తెలుసు. ఆమెతో బ్రేకప్ అయ్యాక, సింగర్ జోనితా గాంధీ, హీరోయిన్ కీర్తి సురేష్ తో రిలేషన్ లో ఉన్నారని.. అనిరుధ్ పై రూమర్స్ వస్తూనే ఉన్నాయి. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా ఓ క్రేజీ రూమర్ వైరల్ అవుతుంది. అదేంటంటే.. సన్ రైజర్స్ క్రికెట్ టీమ్ ఓనర్ కావ్య మారన్ తో అనిరుధ్ రిలేషన్ లో ఉన్నాడని, వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకోబోతుందని న్యూస్ తెగ వైరల్ అవుతుంది. కావ్య మారన్.. సన్ రైజర్స్ టీమ్ అనౌన్స్ చేసినప్పటి నుంచి క్రికెట్ అభిమానులకు సెలెబ్రిటీగా మారింది. గత కొన్నేళ్లుగా అనిరుధ్, కావ్య మారన్ సీక్రెట్ గా లవ్ లో ఉన్నారని, పెద్దలను ఒప్పించి పెళ్లికి రెడీ అయ్యారని కోలీవుడ్ టూ టాలీవుడ్ తెగ హల్ చల్ చేస్తుంది. దీంతో లేటెస్ట్ గా ఈ వార్తలను అనిరుధ్ వ్యక్తిగత టీమ్ కొట్టిప డేసింది. కావ్యతో అనిరుధ్ పెళ్లి అంటూ వస్తున్న వార్తల్లో ఎటువంటి నిజం లేదని తేల్చి చెప్పింది. అనిరుధ్, కావ్య ఇద్దరు మంచి ఫ్రెండ్స్ మాత్రమే అని, ఎప్పుడైనా కలిసి మాట్లాడడమే తప్ప వారిమధ్య ఎలాంటి రిలేషన్ లేదని తెలిపింది. అంతేకాదు ఈ రూమర్ పై అనిరుధ్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ షేర్ చేశారు.. అందులో మ్యారేజ్ ఆ.. చిల్ ఔట్ అంటూ స్మైల్ ఎమోజి యాడ్ చేశారు. ఇకపై రూమర్స్ కి చెక్ పెట్టండి అంటూ పోస్ట్ షేర్ చేశారు. దీంతో ఈ రూమర్ పై ఓ క్లారిటీ వచ్చినట్లయింది.

# కుబేర ట్రైలర్ రిలీజ్ పోస్ట్ పోన్.. ఎప్పుడంటే?





ధనుష్ , నాగార్జున, రష్మిక కాంబోలో శేఖర్ కమ్ముల ప్లాన్ చేసిన లేటెస్ట్ సినిమా కుబేర. ఈ సినిమాకు దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించారు. కుబేర నుంచి ఇంత వరకు వచ్చిన సాంగ్స్ గానీ, పోస్టర్లు, టీజర్.. ఇలా ప్రతి ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై బిగ్గెస్ట్ బజ్‌ను క్రియేట్ చేశాయి. నిజానికి శేఖర్ కమ్ముల సినిమాలన్నీ మౌత్ టాక్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేస్తాయి. బట్ ఈసారి ధనుష్, నాగార్జున లాంటి స్టార్ హీరోలతో శేఖర్ కమ్ముల సినిమా చేస్తుండటంతో.. కుబేర ముందు నుంచీ కూడా జనాల నోళ్లలో నానుతూనే ఉంది. ఈ మూవీతో ధనుష్ కు మరోసారి నేషనల్ అవార్డు వస్తుందని శేఖర్ కమ్ముల చెప్పిన సంగతి తెలిసిందే. ఇక చెన్నైలో జరిగిన కుబేర ఆడియో లాంచ్, అందులో ధనుష్ మాట్లాడిన మాటలు కూడా తెగ వైరల్ అయ్యాయి. కోలీవుడ్ లో వివాదాలు, తన మీద చేస్తున్న నెగెటివిటీకి ధనుష్ ఇచ్చిన సమాధానాలు నెట్టింట్లో బాగానే వైరల్ అయ్యాయి. ఇక లేటెస్ట్ అప్డేట్ ప్రకారం ఈరోజు సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తామని చెప్పిన ట్రైలర్‌ను లాస్ట్ మినిట్ లో వాయిదా వేశారు. రేపు జరిగే ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోనే ట్రైలర్‌ను కూడా రిలీజ్ చేస్తే ఆ ఇంపాక్ట్ వేరేలా ఉంటుందని, అందుకే ఈ రోజు ట్రైలర్‌ను రిలీజ్ చేయడం లేదంటూ కుబేర టీం క్లారిటీ ఇచ్చింది. సో రేపు డైరెక్ట్ గా ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ట్రైలర్ కు భారీ రెస్పాన్స్ వస్తుందని ఆడియెన్స్ అంచనాలు పెట్టుకున్నారు.




# కన్నప్ప ట్రైలర్ రిలీజ్.. ఎలా ఉందంటే..?

మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప నుంచి ఎట్టకేలకు బిగ్ సర్ ప్రైజ్ వచ్చేసింది. ఈ మూవీ ట్రైలర్ ను తాజాగా మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే రిలీజ్ అయిన లుక్స్, సాంగ్స్, టీజర్స్ అట్రాక్టివ్ గా ఉన్నాయి. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ గూస్ బంప్స్ తెప్పిస్తోంది. ఈ నెల 13నే ట్రైలర్ రిలీజ్ కావాల్సి ఉండగా.. అహ్మదాబాద్ ఫ్లైట్ క్రాష్ ఘటనతో పోస్ట్ పోన్ అయ్యింది. కన్నప్పలో మంచు విష్ణు మెయిన్ లీడ్ లో తిన్నడి పాత్రలో కనిపించ నున్నారు. మొదటి నుంచి లాస్ట్ వరకూ భక్తి భావం పెంచేలా శివనామ స్మరణతో మార్మోగుతోంది. విజువల్స్, వీఎఫ్ఎక్స్ కూడా వర్కవుట్ అయ్యేలనే కనిపిస్తున్నాయి. ఈ మూవీలో ప్రీతి ముకుందన్ హీరోయిన్‌గా నటించగా.. ముకేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. కాకపోతే ట్రైలర్ లో డబ్బింగ్ విషయంలో తడబడినట్టుగా అనిపించింది. ప్రొఫెషనల్ గా అనిపించలేదు. పైగా కన్నప్ప లాంటి సీరియస్ ఓరియెంటెడ్ ప్రాజెక్ట్ హ్యాండిల్ చేస్తున్నప్పుడు మేకర్స్ ఇంకాస్త కేర్ ఫుల్ గా ఉండాలి. అటు యాక్టర్స్ లుక్స్ విషయంలో కూడా ఒరిజినాలిటీ మిస్ అయ్యింది. ఒక్క ప్రభాస్ లుక్స్ తప్ప రిమైనింగ్ క్యారెక్టర్స్ లుక్స్ ఇంప్రెసివ్ గా లేవనే చెప్పాలి. పైగా డైలాగ్ డెలివరీ కూడా చాలా లైట్ గా అనిపించింది. డైలాగ్స్ లో డెప్త్ లేదు. ఫైనల్లీ ఈ మూవీలో భారీ కాస్టింగ్ ఉండటం ప్లస్ పాయింట్. అది తప్ప స్టోరీలో స్ట్రాంగ్ ఎలిమెంట్ ఉంటేనే మూవీ వర్క్ అవుతుంది. లేదంటే కాస్త ఆలోచించాల్సిందే మరి. ఇక మోహన్ బాబుతో పాటు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మలయాళ స్టార్ మోహన్ లాల్, బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, బ్రహ్మానందం, సప్తగిరి, శివబాలాజీ లాంటివారు కీలక పాత్రలు పోషించారు. స్టీఫెన్ దేవాస్సీ మ్యూజిక్ అందించారు. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై మోహన్ బాబు మూవీని ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఈ నెల 27న తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.






# బాలీవుడ్‌ను శాసిస్తున్న తెలుగు సినిమాలు..

## ఇంతకాలం అయినా తగ్గని ఆదరణ!!




బాలీవుడ్ లో ఒకప్పుడు సినిమాలు వస్తున్నాయంటే, అవి బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తాయా అని అందరూ ఆసక్తిగా చూసేవారు. అయితే, బాహుబలి సినిమా తర్వాత మాత్రం ఈ లెక్కలు పూర్తిగా మారిపోయాయి. సౌత్ సినిమాలు.. ముఖ్యంగా తెలుగు సినిమాలు బాలీవుడ్ ఇండస్ట్రీని కూడా షేక్ చేస్తున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే.. టాలీవుడ్ నుండి ఏదైనా పాన్ ఇండియా ప్రాజెక్ట్ వస్తుందంటే చాలు బాలీవుడ్ ఇండస్ట్రీలో టెన్షన్ క్రియేట్ అవుతుంది. ఇప్పటికే పలు తెలుగు సినిమాలు బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర దుమ్ములేపాయి. అయితే, బాక్సాఫీస్ దగ్గర మాత్రమే కాకుండా బీటౌన్ కు సంబంధించిన అన్ని విషయాల్లోనూ టాలీవుడ్ తన సత్తా చాటుతోంది. ఇప్పటికే బాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటిన పుష్ప-2 సినిమా రిలీజ్ అయి 6 నెలలు దాటింది. ఈ సినిమాకు అక్కడి ప్రజలు పట్టం కట్టారు. అయితే, ఈ సినిమా ఇంకా కూడా బాలీవుడ్ ను శాశించడం నిజంగా విశేషం. రీసెంట్ గా ఈ సినిమాను హిందీ టెలివిజన్ ప్రీమియర్‌గా టెలికాస్ట్ చేయగా, దానికి సాలిడ్ రెస్పాన్స్ దక్కింది. ఓ తెలుగు సినిమా రిలీజ్ అయి ఆరు నెలలు దాటినా, అక్కడి జనాలు ఈ సినిమాకు పట్టం కడుతుం డటంతో బాలీవుడ్ మేకర్స్ ఆలోచనలో పడ్డారు. మరి రాబోయే రోజుల్లో సౌత్ ఇండియా మూవీస్ బాలీవుడ్ లో ఇంకా ఎలాంటి వండర్స్ చేస్తాయో చూడాలి.





# రాజసాబ్ టీజర్ లాంచ్ ఎప్పుడంటే?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్ గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ సినిమా ది రాజా సాబ్. మరి ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్ కి ముందుగా టీజర్ ని లాంచ్ చేయబోతున్నారు. ఈ జూన్ 16న గ్రాండ్ గా లాంచ్ చేస్తుండగా ఈ ఈవెంట్ ని హైదరాబాద్ ప్రసాద్స్ లో గ్రాండ్ గా చేస్తున్నారు. అయితే అక్కడ ప్రభాస్ ది రాజా సాబ్ పై 35 అడుగుల స్పెషల్ కటౌట్ ని పెడుతున్నారట. ఫ్యాన్స్ ఈ బిగ్ డే కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక టీజర్ లాంచ్ టైం ఇంకా రావాల్సి ఉంది. మరి ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తుండగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ వారు నిర్మాణం వహిస్తున్నారు. ది రాజా సాబ్ టీజర్ 2 నిమిషాల 2 సెకన్లు ఉంటుందని టాక్. ఈ విషయం సోషల్ మీడియాలో అప్పుడే వైరల్ అయింది. ఈ టీజర్ ఎలా ఉంటుందోననే క్యూరియాసిటీ పెరిగిపోతోంది. ది రాజా సాబ్ సినిమా టీజర్ మరో రెండు రోజుల్లో జూన్ 16వ తేదీన ఉదయం 10 గంటల 52 నిమిషాలకు రిలీజ్ కానుంది. ఈ వివరాలను మూవీ టీమ్ అఫిషియల్ గా అనౌన్స్ చేసింది. ఈ మూవీ ఈ ఏడాది డిసెంబర్ 5వ తేదీన థియేటర్లలో రిలీజ్ కానుంది.

# పంజుర్లి హెచ్చరికలు నిజమా?






కాంతార ప్రీక్వెల్‌లో వరుస విషాదాలు.. రిషబ్ శెట్టి మెయిన్ లీడ్ లో నటిస్తున్న కాంతారా ప్రీక్వెల్లో తాజాగా మరో విషాదం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని తీర్థహల్లి తాలూకాలోని అగుంబేలో జరుగుతోంది. కాంతారా 2లో నటిస్తున్న ప్రముఖ సినీ, మిమిక్రీ నటుడు కళాభవన్ నిజూ గుండెపోటుతో మరణించారు. కేరళలోని త్రిసూర్ కు చెందిన నిజూ వికె కాంతార సినిమా షూటింగ్ కోసం కర్ణాటకకు వచ్చారు. బుధవారం రాత్రి ఆయన అగుంబే సమీపంలోని హోమ్లో ఉంటున్నప్పుడు తీవ్రమైన ఛాతీ నొప్పితో బాధపడుతున్నట్లు కంప్లైంట్ చేశారు. ఆ వెంటనే నిజూను తీర్థహళ్లిలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ మధ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ కొత్త ప్రమాదంతో కాంతారా 2 టీమ్ అయోమయంలో పడింది. అసలేం జరుగుతోంది? మే నెల నుంచి ఈ వరుస మరణాలేంటీ? ఇలా ఎందుకు జరుగుంతుందని నెటిజన్లు కూడా పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో కాంతార సినిమాలో పంజుర్లి దేవత హెచ్చరికల గురించి సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. కొందరు నెటిజన్లు ఆ హెచ్చరికలు నిజమవుతున్నాయని, సినిమా నటులు వరుసగా మరణిస్తున్నారని అంటున్నారు. అయితే, ఇవన్నీ కేవలం ఊహాగానాలు మాత్రమేనని, వాటికి శాస్త్రీయ ఆధారాలు లేవని మరికొందరు అంటున్నారు. కళాభవన్ నిజూ కేరళలోని త్రిస్సూర్ జిల్లాలోని వదనప్పల్లిలో జన్మించారు. ఆయన 25 సంవత్సరాలకు పైగా విజయవంతమైన మిమిక్రీ కెరీర్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతున్నారు. ఇక కాంతారా 2 షూటింగ్ మొదలైనప్పటి నుంచి పలు వరుస ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. షూటింగ్ స్టార్ట్ చేసిన వెంటనే కొల్లూరులోనే జూనియర్ ఆర్టిస్టులతో వెళ్తున్న బస్సు సడెన్ గా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోయినప్పటికీ.. అందులో కొందరికీ తీవ్ర గాయాలయ్యాయి. అంతేకాకుండా ఓ సారి గాలి వాన రావడం వల్ల నిర్మించిన భారీ సెట్ కూలిపోయింది. అప్పుడు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.ఈ 2025 మే మొదలు నుండి కాంతారా 2లో నటిస్తున్న వారు వరుసగా.. వారాల వ్యవధిలోనే చనిపోతున్నారు. తాజాగా కన్నడ నటుడు, హాస్యనటుడు రాకేష్ పూజారి 33 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు. దానికంటే ముందు మళయాళీ జూనియర్ ఆర్టిస్ట్ కపిల్ సైతం ప్రమా దవశాత్తు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో కాంతార టీమ్ సందేహంలో మునిగింది. మరి ఈ విషయంపై టీమ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.